కరీంనగర్ వార్త
మంగళవారం 17, జనవరి 2023
16 పేజీలు

## జనవరి 19 నుంచి జిల్లాలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం




16లో...

# మాస్టర్ ప్లాన్ మంటలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కొద్ది మొత్తంలో వ్యవసాయ భూమి కలిగి ఉండి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులలో మాస్టర్ ప్లాన్‌తో తమ భూమి హక్కులు కోల్పోతున్నామని తెలియడంతో రైతులు లబో దిబో మంటు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా ఏర్పడ్డాకా 2041 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జగిత్యాల చుట్టు పక్కల గ్రామాలైన అంబారిపేట, హస్నాబాద్, , లింగంపేట, , నర్సింగాపూర్,, తిమ్మాపూర్, తిప్పన్నపేట, గ్రామాల పరిదిలో ఉన్న తదితర గ్రామాల రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములలో ఇండస్ట్రీయల్ జోన్, రిక్రీయేషన్ జోన్, పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్లగా రూపొందించి ప్రభుత్వానికి అందజేశారు.

- ఆందోళన చెందుతున్న రైతులు
- దుబాయ్‌లో మాస్టర్ ప్లాన్
- సెగలు, నిరసనలు
- వెంటనే రద్దు చేయాలని రైతులు ధర్నాలు, రాస్తారోకోలు
- తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పలువురు రాజీనామా
- మంత్రి కేటీఆర్, కలెక్టర్‌లు మాస్టర్ ప్లాన్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్



2 లో..

### 24న కొండగట్టులో వారాహి పూజలకు

# పవన్ కళ్యాణ్ రాక



8వ పేజీలో...

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన రాజకీయ పార్టీ ప్రచార యాత్రకు ప్రత్యేకించి ఏర్పాటు చేసుకున్న వారా హి కి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో వాహన పూజ జరిపేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

### నేడు కంటి వెలుగు

# డ్రై రన్

- ఈ నెల 19 నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం
- జిల్లాలోని 21 గ్రామాలు, సిరిసిల్లలో 3, వేములవాడలో 2 వార్డులలో నిర్వహణ
- ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకునేందుకు వీలుగా డ్రైరన్
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త:** ఈ నెల 19 నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం డ్రై రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కంటి వెలుగు శిబిరాల బాధ్యులను ఆదేశించారు.



2లో...

# ఇన్ ఫిట్ క్రషర్ అండ్ కన్వేయర్ టెక్నాలజీ అద్భుతం



16లో...



2లో...

### ప్రజావాణి ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 12 దరఖాస్తులు   జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# కంటి వెలుగు విజయవంతం చేయాలి

- జనవరి 18న ఖమ్మంలో సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.
- కంటి వెలుగు క్యాంపులో ప్రజలు షెడ్యూల్ ప్రకారం వచ్చేలా ప్రణాళిక ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందేలా చర్యలు
- వాట్సాప్ గ్రూపుల ద్వారా సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ
- కంటి వెలుగు క్యాంపులకు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకొని రావాలి
- కంటి వెలుగు విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సంపూర్ణ సహకారం అందించాలి.
- జనవరి 19 నుంచి అన్ని జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం
- కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి హరీష్‌రావు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.సోమవారం మంత్రి హరీష్‌రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి,రాష్ట్ర సిఎస్ శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్,వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి,కమిషనర్ శ్వేతలు హైదరాబాద్ బిఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని,ఇది చాలా సున్నితమైన కార్యక్రమం అని,దీనిని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు.కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు.జనవరి 18న ఖమ్మంలో సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని,జిల్లాల్లో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు,ఎమ్మెల్యేలు,శాసన మండలి సభ్యులు,జెడ్పి చైర్మన్లు,జెడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలలో కలెక్టర్,డిఎంహెచ్ఓ వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని,జిల్లాలో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు,మండల హెడ్ క్వార్టర్‌లో నైట్ హాల్ట్ చేసేలా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని,ఉదయం 8.45 నిమిషాలకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శుల,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఆర్‌పిలు,విఓఏలను భాగస్వామ్యం చేయాలని,క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించాలని,ప్రజలు ఉదయం,మధ్యాహ్నా సమయాల్లో వచ్చే విధంగా షెడ్యూల్ చేయాలని మంత్రి సూచించారు.కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్‌కార్డు తీసుకొని వచ్చే విధంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా,ఎఎన్ఎంలు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగుపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో ఉన్న ఎంపిఓ,ఎంపిడివోలు,తహశీల్దార్‌లు,మండల ప్రత్యేక అధికారి ప్రతిరోజూ వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని,జిల్లా స్థాయిలో డిఎంహెచ్‌వో,ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని,ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపుల్లో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవి,వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీ రాజ్ మున్సిపల్ అధికారులతో కంటి వెలుగు ఏర్పాట్లపై కలెక్టరేట్ నందు సమావేశం నిర్వహించారు.కంటి వెలుగు కార్యక్రమాన్ని ముందస్తు షెడ్యూల్ ప్రకారం పేదలవారిగా ఫేజులవారిగా కంటి వెలుగు శిబిరాలను నిర్వహించాలన్నారు.శిబిరాల వద్ద షామీయానాలు ఏర్పాటు చేసి,ప్రజలకు రక్షిత త్రాగునీరు,కుర్చీలు సరిపడా సమకూర్చాలని చెప్పారు.పట్టణాల్లో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రతిరోజు 400 మందికి,గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబిరం ద్వారా ప్రతిరోజు 300 మందికి పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసినందున ఆ దిశగా ఏర్పాటు చేయాలన్నారు.కంటి వెలుగు శిబిరాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించాలని అన్నారు.కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా స్వయం సహాయక బృందాలు అంగన్వాడీ టీచర్ల సహాయంతో మోబిలైజేషన్ చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మంద మకరంద్,ఎస్పీ సింధూ శర్మ,జిల్లా వైద్యాధికారి మున్సిపల్,పంచాయతీ రాజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ మంటలు

మొదటి పేజీ తరువాయి...

ఇంత వరకు బాగనే ఉన్నప్పటికి వారం రోజుల క్రితం రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటుందట అని ఇట్టి విషయం రైతులకు తెలిసింది.దీంతో ఆయా గ్రామాల రైతులు అయోమయానికి లోనై సంబందిత అధికారులను సంప్రదించగా నిజమేనని తెలిసింది. దీంతో రైతులు కోపోద్రిక్తులై కలెక్టర్ కార్యాలయం ముందు, ఆర్డీఓ కార్యాలయం ముందు, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలు చేయడమే కాకుండా ఆయా కార్యాలయాలలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ ప్లెక్సీలను చింపి రోడ్డుపై దగ్దం చేశారు. కండ్లపల్లి , నర్సింగాపూర్, తిమ్మాపూర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూములు రిక్రియేషన్ జోన్‌లుగా అంటే అందులో పార్కులు, ప్లే గ్రౌండ్‌లు, ఓపెన్ ల్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తారు. అలాగే తిప్పన్నపేట, అస్నాబాద్, లింగంపేట గ్రామ శివారులలోని వ్యవసాయ భూములలో ఇండస్ట్రియల్ జోన్‌లుగా ఏర్పాటు చేశారు.ఆయా గ్రామలలో వ్యవసాయ భూమలు అదే గ్రామాలకు చెందిన రైతలవే కాకుండా ఉప్పరిపెట గ్రామస్తుల భూములు అస్నాబాద్‌లో, మోతె రైతుల భూములు నర్సింగాపూర్ శివారులో ఇలా రైతుల భూములు జగిత్యాల చుట్టు పక్కల గ్రామాల రైతుల భూములు,ఈ ఆరు గ్రామాల శివారులో ఉండడం చేత రైతులు ఆందోళన చెందుతున్నారు.కాగా చుట్టు గ్రామాలలో కొందరి రైతులకు 20 గుంటల నుండి 1 ఎకరం 3 ఎకరాల లోపు రైతుల అనేక మంది ఉన్నారు. ఈ భూమి ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటే మేము ఎలా జీవనం సాగించేది అని కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఆయా గ్రామాల రైతులు సంక్రాంతి పండగను కూడ జరుపుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ వ్యతిరేకిస్తు తిమ్మాపూర్ గ్రామపాలక వర్గం రాజీనామ చేశారు. గ్రామసర్పంచ్ మెరుగు రమ సర్పంచ్, ఎలేటి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్‌తో 8 మంది వార్డు సభ్యుల పాలక వర్గం రాజీనామ చేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమీటి డైరెక్టర్ దుమాల రాజేష్ రాజీనామ చేశారు. ఇండస్ట్రియల్ జోన్, రిక్రీయేషన్ జోన్, పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్లను వెంటనే రద్దు చేయాలని,రద్దు చేస్తున్నట్లు మంత్రి కేటిఆర్, జిల్లా కలెక్టర్ రవి లు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారిపై అంబారిపేట, అస్నాబాద్, ఉప్పరిపేట గ్రామస్తులు రోడ్డుపై బైటాయించి ధర్నాలు చేయడంతో భారీగా వాహనాలు నిలిచి పోయినాయి. వ్యవసాయ భూములు కాపాడాలని ఇండస్ట్రియల్ జోన్, రిక్రీయేషన్ జోన్, పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ రావాలని డిమాండ్ చేస్తూ గంటల తరబడి ధర్నా చేశారు. మాస్టర్ ప్లాన్‌కై మేము ఎలాంటి తీర్మానాలు ఇవ్వలేదని తీర్మానాలు ఇవ్వకుండానేఎలా మా భూములు లాక్కుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌ను వెంటనే



రద్దు చేయకపోతే నష్ట పోతున్న రైతులందరు ఏకమై జేఏసిగా ఏర్పడి పెద్ద మొత్తంలో ఉద్యమం చేస్తామని పేర్కొంటున్నారు.

**మాస్టర్‌ప్లాన్ వెంటనే రద్దు చేయాలి**

**5.అల్లాల రమేష్ రావు,కాంగ్రెస్ నాయకులు ఉప్పరిపేట**



ఎలాంటి గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండానే మాస్టర్‌ప్లాన్ రూపొందించడం ఇండస్ట్రియల్ రిక్రీయేషన్ జోన్లుగా ఏర్పాట్లు చేసి రైతుల వ్యవసాయ భూములు లాక్కోవడం సరికాదని,రైతులు అంత సన్నకారు రైతులే ఉన్నారని,వ్యవసాయం చేసుకునే జీవనం గడిపేవారని,వారి వద్దనుండి భూములు లాక్కుంటే ఆత్మ హత్యలే శరణ్యమని వెంటనే సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని,అంతే కాకుండా మంత్రి కెటిఆర్,జిల్లా కలెక్టర్‌లతో మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని,లేని పక్షంలో అన్ని గ్రామాల రైతులం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు.

**రైతుల సెంటు వ్యవసాయ భూమి పోనివ్వను,ఇది ముసాయిదా మాత్రమే,**

**వైద్యులు సంజయ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే**



రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ముసాయిదా మాత్రమేనని,60 రోజులలో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని,రైతుల అందరి అభిప్రాయం మేరకే మళ్లి చేర్పులు మార్పులు చేయడం జరుగుతుందని,రైతులకు వ్యతిరేకంగా సెంటు భూమిని కూడా ఇండస్ట్రియల్ రిక్రియేషన్ జోన్లలో పోనివ్వనని హామీ ఇస్తున్నానని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 12 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్,ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# నేడు కంటి వెలుగు డ్రై రన్

మొదటి పేజీ తరువాయి...



మంగళవారం చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమం డ్రై రన్ నిర్వహణ ఏర్పాట్లపై 26 కంటి వెలుగు బృందాల బాద్యులతో సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎంపిక చేసిన 21 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపాలిటీలోని మూడు వార్డులు, వేములవాడ మున్సిపాలిటీలోని రెండు వార్డులలో కంటి వెలుగు డ్రై రన్ నిర్వహించాలని తెలిపారు. నిర్దేశిత టైం టేబుల్ తప్పని సరిగా పాటిస్తూ డ్రై రన్ చేపట్టలన్నారు. అవసరమేతే కంటి వెలుగు బృందాలకు వసతి సౌకర్యం కూడ కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. డ్రై రన్ నిర్వహణ సమయంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సమీక్షుంచుకుని కంటి వెలుగు కార్యక్రమం ప్రారంబం నాటికి అన్ని విదాలుగా సన్నద్దంగా ఉండాలని అన్నారు. అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, డాక్టర్ శ్రీరాములు, డిఎల్పీఓ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ఏర్పాట్లును పరిశీలించిన అదనపు కలెక్టర్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2వ,విడుత కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లును జిల్లా అదనపు కలెక్టర్ మంద మకారంద్ సోమవారం పరిశీలించారు. మండలంలోని సంగెం గ్రామంలో సంఘ భవనంలో,జోగిన్‌పల్లి గ్రామంలో ఆదర్శరెడ్డి సంఘ భవనంలో ఉచితకంటి వెలుగు శిబరం ఈనెల 18 నుండి ఫిబ్రవరి 2వ తేది వరుకు కంటి వెలుగు కార్యక్రమంలో చేపట్లునుట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎల్పీఓ శంకర్,ఎంపీడీఓ నీరజ,సర్పంచులు చెప్యాల నర్సయ్య,దుంపల నర్సు రాజనర్సయ్య,ఉపసర్పంచులు తిరుపతిహెల్త్ సూపర్‌వైజర్ ఇస్తార్,కంటి వెలుగు బృందం ప్రతిష్ఠ, రాజేశ్వరి, వనజ, లక్ష్మి, తదితరలు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యం

**సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం**
**రైతు పక్షపాతి ప్రభుత్వం**
**తెలంగాణ ప్రభుత్వం**
**జగిత్యాల ఎమ్మెల్యే**
**డా.సంజయ్ కుమార్,**
**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాల అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి,మొరపల్లి,చల్‌గల్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఆయా గ్రామాల్లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ప్రతి పల్లెకు ఒక పార్కు, వైకుంఠ దామం,కంపోస్టు షెడ్డు, ఏర్పాటు చేసుకున్నామని,క్రీడా మైదానాలు సైతం ఏర్పాటు చేశామని అన్నారు.నేడు పల్లెలు, పట్టణాలు దీటుగా పచ్చధనం,పరిశుభ్రతతో అద్దంలా తయార య్యాయని, గతంలో వ్యవ సాయం దండగా అనే వారని,నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండగలా తయార యిందని అన్నారు. రైతుబంధు, రైతుభీమా ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నామని, రైతులకు న్యాయం జరిగేలా మాస్టర్ ప్లాన్ ఉంటు ందని, ప్రజలు మోస పూరిత రాజకీయ ఉచ్చులో పడవద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు.వివిధ రోగాలతో శస్త్ర చికిత్సలు చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సిఎం సహాయనిధి ఒక వరం అని అన్నారు.జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందని, 100కు పైగా వైద్యుల సేవలు అందు బాటులో ఉన్నాయని, అందరూ ఉపయోగించు కోవాలని అన్నారు. జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ.1.80 లక్షలతో సిటి స్కాన్ ఏర్పాటు చేసి ప్రారంభించు కున్నామని తెలిపారు. గతంలో కంటే ఆరోగ్య శ్రీలో అత్యధిక వైద్య సేవలు తెలంగాణ రాష్ట్రంలో అందు తున్నాయని, ఆరోగ్యశ్రీ సేవలు నిర్వీర్యం చేశారని అనడం బాధాకరమని అన్నారు.మాతా శిశు ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని,ఇటీవల ఎంపిటిసి సైతం సాధారణ ప్రసవం ద్వారా బిడ్డకు జన్మనిచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు.నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తే వైద్యులపై చర్యలు ఉంటాయని,బీద మధ్య తరగతి ప్రజల పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కేసిఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. దేశంలో పలు రాష్ట్రాలు తెలంగాణను చూసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో సిఎం సహాయనిధి చెక్కులు ప్రజలకు అందలేదని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్, పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కట్ట రాజేంధర్, ఎంఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, సర్పంచులు నాడెం రత్నమాల శంకర్,సత్తమ్మ, గంగారాం, ఎల్ల గంగనర్సు రాజన్న,ఉప సర్పంచ్‌లు గణేష్, రామ్మోహన్, పద్మతిరుపతి, గ్రామ శాక అధ్యక్షుడు రాజిరెడ్డి,పుదరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు తిరుపతి,గిరి,శేఖర్,ఎంఎంసి డైరెక్టర్ శ్రీనివాస్,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్‌ను కలిసిన దేవేందర్ రెడ్డి


*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



కరీంనగర్ జిల్లా కేంద్రానికి సోమవారం వచ్చిన సిఎం కేసీఆర్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి (కెడిఆర్) కలిశారు. మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య దశ దిన కర్మ పాల్గొన్న అనంతరం కేసీఆర్ దేవేందర్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అనంతరం సిఎం కేసీఆర్ తో బస్సులో హెలిపాడ్ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి దేవేందర్ రెడ్డి వెళ్ళారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల కళ్యాణ మహోత్సవం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ మల్లికార్జునస్వామి కేతమ్మలకు ఒగ్గు పూజారుల మంత్రోచ్ఛర్ల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లవా,ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి,ఏలేటి వెంకటరెడ్డి,కొప్పెర రవీందర్‌రెడ్డి,పెద్ది కుమార్,ముత్యాల తిరుపతిరెడ్డి,కిషన్‌రెడ్డి,అశోక్‌రెడ్డిలతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గూడెంలో ఘనంగా బీరన్న బోనాలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం గూడెం గ్రామంలో ఆదివారం కురుమ కులస్తుల కుల ఆరాధ్య దైవమైన బీరన్న బీనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకుని శివసత్తుల పూనకాలతో డప్పుచప్పుళ్ళ మధ్య కుల దైవమైన బీరన్న గుడి వద్దకు బోనాలను ఎత్తుకుపోయి గుడి వద్ద పెట్టి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్దమనుషులు మాట్లాడుతూ... ప్రతి ఏటా కురుమ కులస్థులు సంక్రాంతి పండుగకు బోనాలతో బీరన్న దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, గూడెం సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, కురుమ కుల పెద్ద మనుషులు వీరముష్టి రాజకొమురయ్య, నరిగే ఓదెలు, బీరయ్య, కుమారస్వామి, మహిళలు పాల్గొన్నారు.


## పలు కుటుంబాలకు కేసీఆర్ సేవాదళం ఆర్థిక సహాయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన నిరువట్ల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపా ధ్యాక్షుడు జూలపల్లి జడ్పి టిసి బొద్దుల లక్ష్మణ్‌కు తన అనుచరులు వారి ఆర్థిక పరిస్థితిని తెలపగా వెంటనే స్పందించి ఎల్లయ్య కుటుంబానికి 5000 వేలు రజాక్ కుటుంబానికి మూడు వేలు వడ్కపూర్ గ్రామానికి చెందిన కూలి రాజుల కుటుంబానికి మూడువేలు,పక్కా సునీత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. కులాలకతీతంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్న బొద్దుల లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశం జిల్లా నాయకుడు చాతల్ల కాంతయ్య,మండల అధ్యక్షుడు అమరగొని శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్,మనుమండ్ల సంపత్,రాములు,గుజ్జేటి సంపత్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రజల ఆరోగ్యానికి ఆయుష్మాన్ భవ స్కీం ఎంతో ఉపయోగం

**-- మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య**

*ఓదెల, ప్రభాత వార్త:*



ప్రజల ఆరోగ్యానికి ఆయుష్మాన్ భవ స్కీం ఎంతో ఉపయోగకరమని మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య అన్నారు. ఓదెల మండల ప్రెస్ క్లబ్ పోత్కపల్లిలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత దేశంలో ప్రభుత్వాలు ఏర్పాటు కావడానికి భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఒక్కటే మార్గం దీనిని ప్రజలు ఓటు హక్కుతో గ్రామస్థాయి నుండి దేశంలో పరిపాలన అధికారం చేపట్టడానికి ఎంతో దోహదపడుతుందని, మనమందరం ఓటు వేయగా గెలిచిన వ్యక్తులు ప్రజల అవసరాలు తీర్చే బాధ్యత వారి పైన ఉండి కానీ కేంద్రం ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు కలవకుండా ఆయుష్మాన్ భవ స్కీమ్‌లో నమోదు చేసుకున్న వారికి ఆరోగ్యం బాగా లేకపోతే చికిత్స ఖర్చుల కోసం ఐదు లక్షల రూపాయలు కేటాయించింది కానీ తెలంగాణ రాష్ట సిఎం కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేయకుండా కొన్ని రోజులు నిర్లక్ష్య ధోరణి అవలంభించారన్నారు. ఈ స్కీం వలన కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని ఈ ఆయుష్మాన్ భవ స్కీంను రాష్టంలో నమోదు చేయించలేదని అన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది పరిపాలించే వ్యక్తులే ఇంత నిర్లక్ష్యం చేయడం చాలా బాధకరమని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ స్కీం నమోదు చేసి అప్లికేషన్ మండల తహశీల్ధార్ కు అందజేయాలని, దీనికి సంబంధిత అధికారులు ఈ స్కీం గురించి బ్యానర్లు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించి పెద్ద మొత్తంలో నమోదు చేయడం వలన ఐదు లక్షల వరకు ఆరోగ్య ఖర్చులు కింద కేంద్ర ప్రభుత్వం భరించుకుంటుందని ప్రతి ఒక్కరిని ఆయుష్మాన్ భవ స్కీంలో నమోదు చేయించాలని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నోముల సదాశివ రెడ్డి, నోముల మాధవ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎలిగేడు గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గ్రామంలో క్రికెట్ పోటీలను ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జడ్పీవైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య,సర్పంచి బూర్ల సింధుజలు ప్రారంభించారు. గ్రామ స్థాయిలో గెలిచిన జట్టు మండల స్థాయిలో గెలిస్తే జిల్లా స్థాయికి ఎంపిక జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో గెలచయిన జట్టుకు ప్రథమ ద్వితీయ బహుమతులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,ప్రవీణ్,గ్రామశాఖ అధ్యక్షుడు బోయిన సతీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రహీం,ముంజం రాకేష్,శరత్‌రెడ్డి,బద్దం తిరుపతిరెడ్డి, న్యాతరి పోచాలు, సమ్మయ్య,సుమన్,నరేష్‌లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు సర్వసభ్య సమావేశం

## సమావేశాలకు హాజరుకాని పలువురు అధికారులు

రామగిరి, జనవరి15, ప్రభాతవార్త




రామగిరి మండలప్రజా పరిషత్తు కార్యలయం ఆవరణలో నేడు మంగళవారం 11గంటలకు ఎంపిపి ఆరేళ్ళి దేవక్క అధ్యక్షతన సర్వసభ్య సమావేశంను నిర్వహించడంకు అధికారలు అన్ని ఏర్పాట్లను చేశారు. కాగా ఈసమావేశంకు ఎంపిటీసీలు, సర్పంచులు, వివిధశాఖల అధికా రులు, సమయంకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని ఎంపిపి ఆరే ళ్ళి దేవక్క కోరారు. సమా వేశాలకు హాజరుకాని పలువురు అధి కారులు గతంలో నిర్వహించిన సమా వేశాలకు గైర్హజరైతున్న అధికారులపై చర్యలకు కలెక్టర్‌కు విన్నవిస్తున్నమని ఎంపిపి, ఎంపిడిఓ ప్రతి సమాశాల్లో చెబుతున్నారు. అయితే చర్యలు మాత్రం శూన్యమని, దీంతో సంబంధిత శాఖలోని అధికారుల గైహాజరుతో ఆయా శాఖలో పలురకాల అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు ఎంపిటీసీ సభ్యుల, ప్రజల నుంచి ఆరో పణలు వెలువడుతున్నాయి... సమావేశలకు గైర్హజరైతున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు సభ్యులు ప్రశ్నింస్తున్నారు. అయితే గతంలో జరిగిన సమావేశంకు మొత్తం 23శాఖలకు సంబం ధించిన అధికా రులు హాజరు కావాల్సి ఉండగా 14 శాఖల అధి కారులు మాత్రమే హాజరైయ్యారు. మిగిలిన శాఖలు గ్రామీణ అభివృద్ధి శాఖ, అటవీశాఖ, ఆర్‌అండ్‌బీశాఖ, ప్రాథ మిక సహకారశాఖ, ఎక్సైజ్‌శాఖ, మత్స్యశాఖ, సాంఘిక సంక్షేమ, సింగరేణి సంస్థ, తదితర శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కాలేదు ఫలితంగా వాటి సంక్షేమంపై సభ్యుల సమావేశాల్లో నివేధికలు లేవు, చర్చలు జరగలేదు. దీంతో ఈ శాఖలకు సంబందించిన అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు ఎంపిటీసీ సభ్యుల, ప్రజల నుంచి ఆరోపణలు వెలువడుతున్నాయి. మరీ ఈ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

కోరుట్ల వార్త

## హైమాస్ లైట్స్‌ల మరమ్మత్తు

రామగిరి, జనవరి15, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంలోని వేణుగోపాల్ స్వామి ఆలయం ఆవరణలోని హైమాస్ లైట్స్‌ల మరమ్మత్తు సోమవారం చేయించారు. వివరాల్లోకి వెళ్ళితే గత కొద్ది రోజులుగా వేణుగోపాల్ స్వామి ఆలయం ఆవరణలోని హైమాస్ లైట్లు వెలుగడం లేదు. దీంతో సర్పంచ్ గంట పద్మ దృష్టికి రావడంతో సోమవారం అమె ప్రత్యేక శ్రద్ధతో మరమ్మత్తులు చేయించారు. ఈక్రమంలో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వేము కనుకయ్య, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులున్నారు.

## సింగరేణి ఆర్జీ3లో ఆయిల్ దోపిడి

రామగిరి, జనవరి15, ప్రభాతవార్త



మండలంలోని ఆర్జీ3లో ఆయిల్ దోపిడి గత శనివారం జరిగినట్టు విశ్వసీయంగా సోమవారం తెలిసింది. దీంతో ఏరియాలోని సెక్యూరిటీ విభాగం జూనియర్ ఇన్స్పెక్టర్ జలీల్‌పాషాతో పాటు ఎస్ అండ్ పిసీ గార్డును ప్రాథమిక విచారణలో భాగంగా సస్పెండ్ చేశారని తెలిసింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఖాళీ డ్రమ్ముల (ఖాళీ బ్యారల్) కొనుగోలు టేండర్ పొంది డ్రమ్‌లను లారీ (డిసీఎం వ్యాన్)ల్లో తరలించే క్రమంలో నిండు ఆయిల్ కలిగిన (బ్యారల్)లు దోపిడి జరిగిందని వినిపిస్తోంది. అయితే ఖాళీ డ్రమ్‌ల లోడ్‌లో చేసే క్రమంలో (డిసీఎం వ్యాన్)లో పుల్ ఆయిల్ కలిగిన సుమారుగా 800వందల లీటర్లపై అయిల్ డ్రమ్‌ల (బ్యారల్)ను లారీ (డిసీఎం వ్యాన్)లో లోడు చేసినట్టు వినికిడి. అయితే సమాచారం తెలుసుకున్న ప్రత్యేక విభాగం సిబ్బంది విచారిస్తున్నట్లు కార్మికుల్లోంచి కార్మిక సంఘాల నాయకుల్లోంచి వినిపిస్తోంది. దీనిపై ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్‌ను వివరణకు సోమవారం సాయంత్రం 05.45కి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## పద్మశాలి ఉద్యోగ సంఘం
## లోగో స్టిక్కర్ ఆవిష్కరణ

పెద్దపల్లి,రామగిరి, జనవరి15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగ సంఘం, టిపియూఎస్ లోగో స్టిక్కర్‌ను సోమవారం పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అవిష్కరించారు. వివరాల్లోకి వేళ్ళితే పెద్దపల్లి జిల్లా బంసత్‌నగర్‌కి చెందిన పరికిపండ్ల నరహరి ఐఏఎసన సొంతింటికి వచ్చారు కాగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల దత్తాద్రి (పెద్దపల్లి ఐటిఐ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్) జిల్లా అద్యక్షులు తుమ్మ మధుసూదన్‌లు పద్మశాలి ఉద్యోగ సంఘం లోగో స్టిక్కర్ గురించి వివరించిన ఆయన లోగో స్టిక్కర్‌ను ఆవిష్కరించారని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల దత్తాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో కోవాధికారి కొలిపాక నగేష్, పరికపండ్ల కోటేష్, ఆడెపు రవికుమార్, పరికిపండ్ల రాము, బూర్ల రాము,తాటిపాముల కిషన్, లక్ష్మణ్, రవికుమార్, రాంనారాయణ, తదితర సంఘం సభ్యులున్నరన్నారు.

## యజ్ఞశాల ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్ రాంమందిర్‌లో మధ్యప్రదేశ్ కమీషనర్, ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి యజ్ఞ శాలను ప్రారంభించారు. కొన్ని సంవత్సరాల నుంచి పక్కా యజ్ఞ శాల లేకపోవడంతో కొంత మంది ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన సొంత ఖర్చులతో యజ్ఞ శాలను నిర్మించారు. ఇందుకు సంబంధించినటువంటి ప్రారంభోత్సవాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజ్ఞ శాల నిర్మాణం అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పరికిపండ్ల రాము, పరికిపండ్ల లక్ష్మణ్‌తోపాటు ఆలయ ఫౌండేషన్ మీడియా సమన్వయకర్త పుప్పాల దయానంద్, బసంతనగర్‌కు చెందిన పాత రవీందర్, కన్నం వెంకటేష్ పలువురు పద్మశాలీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### -- ఎంపిపి రేణుక - తిరుపతి రెడ్డి


వీణవంక, ప్రభాత వార్త:




క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. వీణవంక మండల కేంద్రంలో సీనియర్ పాత్రికేయుడు దాసారపు అనిల్ కుమార్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్ ను వారి తమ్ముడు కృష్ణకాంత్ నిర్వహించగా సోమవారం ముఖ్యఅతిధులుగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో 22 జట్లు పాల్గొనగా ప్రజా ప్రతి నిధులతో కలిసి వారు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి, ఎస్ఐ లు మాట్లాడుతూ.... యువత క్రమశిక్షణతో పాటు శారీరక దారుడ్యం కోసం ఏదో ఒక క్రీడల్లో పాల్గొని నిరంతరం పోటీ పడాలని వారు సూచించారు. మొదటి బహుమతి గా గెలుపొందిన మల్లారెడ్డిపల్లి జట్టుకు 5016 రూపాయలు, ద్వీతీయ బహుమతిగా గెలుపొందిన వీణవంక జట్టుకు 2516 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ స్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, గంగాడి తిరుపతి, ఉప సర్పంచ్ వోరెం భానుచందర్, మాజీ జడ్‌పిటిసి దాసారపు ప్రభాకర్, చిన్నాల ఐలయ్య, నీల పున్నం చందర్, దేవుని శ్రీనివాస్, లడ్డు, నాయకులు, క్రీడాకారులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం మండలంలో 9 మంది లబ్ధిదారులకు మంజూరైన 2,27,500 రూపాయల విలువజేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంథనిలోని రాజగృహాలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి సోమవారం అందజేశారు. ముత్తారంకు చెందిన ఎ.రాధమ్మకు 40వేలు, ఎ.రాజయ్యకు 24వేలు, ఐ.దేవరాజుకు 46వేలు, లక్కారంకు చెందిన ఎం.పోచమ్మకు 20వేలు, కె.కవితకు 14వేలు, కె.వీరమ్మకు 18,500, కేశనపల్లికి చెందిన కె.కుమార్‌కు 36వేలు, హరిపురంకు చెందిన ఎ.మధునయ్యకు 20వేలు, పోతారంకు చెందిన యు.రాజ్‌కుమార్‌కు 9వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, జడ్పి చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్‌తోపాటు పలువురు నాయకులున్నారు.

## క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తా

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పాలకుర్తి, ప్రభాతవార్త.



క్రీడల్లో యువకులు రాణించా లని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆకాం క్షించారు. క్రీడల వల్ల సమా జంలో తగిన గుర్తింపు ఉంటుం దని, ప్రతిభకు ఫలితం దక్కు తుందని అన్నారు. మండలం లోని పాలకుర్తి గ్రామానికి చెందిన యువకులకు సంక్రాంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజపురి నవీన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని పేర్కొంటూ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. తనవంతుగా క్రీడాకారులకు ఎప్పుడూ సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం ఆయన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇంజపురి నవీన్, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, ఇతర నాయకులు ముల్కాల కొంరయ్య, మామిడాల ప్రభాకర్, కొప్పుల రాజేశం, మల్లెత్తుల శ్రీనివాస్, మడిపల్లి రాజమౌళి, మాదాసు సతీష్, దుర్గం కుమార్, ఎండి.హుస్సేన్, శ్యాంసుందర్‌తోపాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు

- బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి
- విజేతలకు బహుమతుల ప్రదానం



ముత్తారం, ప్రభాతవార్త. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ రాణా ప్రతాప్ 11, సీతంపల్లి 11 జట్లకు మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో సీతంపల్లి జట్టు విజేతగా నిలిచింది. మొదటి బహుమతిగా సీతంపల్లి జట్టుకు 5వేల రూపాయలు, రన్నర్‌గా నిలిచిన రాణా ప్రతాప్ జట్టుకు 2వేల రూపాయల నగదు బహుమతులను చంద్రుపట్ల సునీల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహద పడుతాయని, యువత చదువులతో పాటు క్రీడా రంగంలో సైతం రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, ఆర్గనైజర్ తోట నాగరాజు, సీనియర్ నాయకులు ఈదునూరి మల్లయ్య, యువ నాయకులు జక్కుల ప్రవీణ్, జక్కుల సుధీర్, అజయ్, తిరుపతి, జక్కుల సునీల్, రాపెల్లి రమేష్, ఈదునూరి కుమార్ తదిత రులున్నారు.

## ఓదార్చే మాటల కన్నా-సహాయం చేసే చేతులే మిన్నా

జగిత్యాల,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు,సేవా సమితి 12వ వార్షికోత్సవం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పద్మశాలి సేవా సంఘం,భక్త మార్కాండేయ దేవాలయంలో ప్రతి సోమవారం జరుగు అన్నదానం,శాశ్వత అన్నదానం నిధి కొరకు రూ.51,116/- చెక్కును పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కార్యదర్శి తాటిపాముల వినోద్,కోశాధికారి మానపురి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బోగ రాజు,కార్యవర్గమునకు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షుడు దాసరి మహేంధర్, వొల్లాల గంగాధర్,కొక్కుల గంగాధర్,అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్,సంగీత శ్రీనివాస్,కొమాకుల సుదర్శన్,వొడ్డపెల్లి రాజనర్సయ్య,పొలాస శంకర్,భోగ రాజేశంలచే నిర్వహించబడినది.

## ఎమ్మెల్యే సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపిన మల్లేషం గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కాసారపు మల్లేషం గౌడ్ జగిత్యాల జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలుపగా శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలో 6గురికి మంజూరైన కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిఎం కల్వల నారాయణ తన ఛాంబర్‌లో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో ఒకరికి డెత్ కేస్ కింద, మరో ఐదుగురికి మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నూతనంగా చేరబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ మల్లీశ్వరీ తదితరులున్నారు.

## విజ్ఞాన విహారయాత్రకు బుగ్గారం విద్యార్థులు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. కాళేశ్వరం, రామప్ప, లక్నవరం,వరంగల్,వెయ్యి స్తంభాల ఆలయాలతో పాటు, చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. లక్నవరంలో రోప్‌వే పై నడిచి అబ్బుర పడ్డారు.బోటింగ్ చేసి ఆనందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్,ఉపాధ్యాయులు లచ్చయ్య, సత్యనారాయణ, సత్యం,అశోక్,రిమ్ల హసన్,కృష్ణవేణి,పిఈటి వేణు,శ్రీనివాస్,పురుషోత్తం పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు, వేద పండితులు అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యుడు అక్కనపల్లి సురేందర్, వేముల నరేష్, గుడిశెట్టి రవీందర్, గుంపుల రమేష్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు నాగాలింగేశ్వర స్వామి ఆలయ పనులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సుప్రసిద్ధ నాగలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని రాగినేడులో నాగలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ నిర్మాణ పనులు 90శాతం పూర్తయ్యాయని, త్వరలోనే దివ్యమైన ముహూర్తంలో ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. నాగలింగేశ్వర స్వామి ఆలయంలో త్వరలో గొప్ప శైవ క్షేత్రంగా మారనుందని అన్నారు. పలువురు పీఠాధిపతుల సమక్షంలో ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహిస్తామని అన్నారు.

## అంగరంగ వైభవంగా పంచ కళ్యాణం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణం స్థానిక అరవింద్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కొత్తపెల్లి శ్రీనివాస్ భవాని,కొత్తపెల్లి నాగభూషణం తనూజ ఆధ్వర్యంలో సోమవారం పంచ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం తీర్థ ప్రసాదాలు,అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులు,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

## గట్టు శ్రీనివాస్‌కు డాక్టర్ రేట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్‌కు డాక్టరేట్ లభించింది. కాకతీయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషలాలజీలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్ సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషలాలజీలో భాగంగా తెలంగాణ లోని ట్రైబల్స్ ఏరియాలో ఉన్న విద్యా విధానంపై అధ్యాయం చేయగా గట్టు శ్రీనివాస్ కు డాక్టర్ రేట్ పొందగా సందర్భంగా సోమవారం పెగడపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ ఆధ్వర్యంలో గట్టు శ్రీనివాస్‌ను గ్రామస్తులు,సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్ హ్యాండీక్యాప్ అయినా తెలంగాణ ట్రైబల్స్ ఏరియాలో ఉన్న విద్యా విధానం చేసి డాక్టర్ రేట్ సాధించడం అభినందనీయమన్నారు. గట్టు శ్రీనివాస్ మరెన్నో డాక్టర్ రేట్లయు సాధించి ఉన్నతమైన మంచి ఉద్యోగం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గొడుగు రాజకొమురయ్య, ఉపసర్పంచ్ సుఖేందర్‌రెడ్డి, జంగా శ్రీనివాస్‌రెడ్డి,దూలం రాజు,బోలమైన శ్రీనివాస్,గోపగాని శ్రీకాంత్,రాజేష్ ఖన్నా,బూర్ల తిరుపతి,కొండ శ్రీనివాస్,నక్కల గిరి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ టౌన్ ఎస్ఐపై బదిలీ వేటు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ టౌన్ ఎస్ఐ తిరుపతి ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. ఇటీవల శివమాల ధరించిన ఓ భక్తుడిని కొట్టిన ఘటనలో టౌన్ ఎస్ఐ తిరుపతిని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ పూర్తి స్థాయి విచారణకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాలు జారీ చేశారు.

మెటుపల్లి వార్త

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం పండుగలు

### కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ పండగలు ప్రతిబింబమని జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ అన్నారు. సుల్తానా బాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా వివిధ రూపాలలో ముగ్గులను కలర్స్ తో చక్కగా వేశారు. 45మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి పురం శృతి 6వేలు, రెండవ



బహుమతి నల్ల మౌనిక 5వేలు, మూడవ బహుమతి నల్ల సంధ్య 4వేలు ముగ్గుల పోటీల్లో న్యాయ నిర్ణేతల సమక్షంలో విజేతలుగా గెలువగా వారికి నగదు ప్రోత్సాకాన్ని బొద్దుల లక్ష్మణ్ అందించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అనగానే మహిళలు ముగ్గులు ఎంతో ఇష్టంగా తమ ఇంటిముందు చక్కగా కలర్లతో వేసుకుంటారని, తెలంగాణ లోని అన్ని పండగలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్ర మాలు చేపడుతున్నామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, వల్స భాస్కర్, అంజయ్య, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ముస్లిం స్మశాన వాటికలో పిచ్చిమొక్కలు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించాలని మర్కాజీ ఇంతేజామి ఇస్లామియా కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరగడం ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్మశాన వాటిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించాలని, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్, ఫినాయిల్‌తో పరిసరాలను శుభ్రపరచాలని, వసతులు కల్పించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షుడు మహ్మద్ షకీల్, ఫారుక్, అలీ మీర్జాబేగ్ షేక్, షేక్ సాదిక్, సయ్యద్ సిరాజ్, మహ్మద్ అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వాల్గొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈనెల 18న కంటి వెలుగు పథకాన్ని వాల్గొండ, గుండంపల్లి గ్రామాల్లో ప్రారంభమవుతుందని కంటి సమస్యలు ఉన్న వారికి తగు పరీక్షలు నిర్వహించి అవసరమైతే చికిత్స చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వాహని, సర్పంచ్‌లు ధనరేకుల మల్లు, దండిగ గంగు, ఎంపిటిసి సుజాత, మంజుల, ఉపసర్పంచ్‌లు , కంటి వెలుగు ఇంచార్జిలు, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, సంతోష్‌యాదవ్, దండిక రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ ఎంపిటిసి సంగ స్వరూప - సమ్మయ్యల కుమారుడు సంగ అజయ్ అనారోగ్యంతో హన్మ కొండలోని అజార హస్ప టల్‌లో చేరాడు. కాగా చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను



హుజూరా బాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి ఓదార్చి బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామి యాదవ్, బిఆర్ఎస్వీ నాయకులు చిన్నాల శ్రీకాంత్, దాముఖ వినీత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం వేళల్లో ఇంటి ఆవరణలలో అందమైన ముగ్గులను వేసి అలంకార ప్రాయంగా తీర్చిదిద్దారు. స్నానమాచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లల్లో బంధువులు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందంగా గడిపారు. అలాగే పిండి వంటలు తయారు చేసుకుని భోజనాలు చేశారు. అలాగే యువత, పిల్లలు పతాంగిలు ఎగురవేసి పండగ వాతావరణాన్ని కల్పించారు. పలు వ్యాపార సంస్థల్లో ఉద్యోగులు అందంగా అలంకరించుకుని పండుగ సంబురాలను జరుపుకున్నారు. కాగా ఆలయాలు భక్తుల తాకిడితో మారుమోగి పోయింది. మొత్తానికి సంక్రాంతి వేడుకల్లో ప్రజలు, యువత, చిన్నారులు పాల్గొని సంబురాలతో జరుపుకున్నారు.

## వినికిడి యంత్రం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కర్నాల శ్రీకాంత్‌కు వినికిడి యంత్రానికి అందజేసినట్లు ఎంపీపీ చంద్రయ్య తెలిపారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో శ్రీకాంత్‌కు వినికిడి యంత్రాన్ని అందజేయగా, తనకు యంత్రం వచ్చేలా కృషి చేసిన అధికారులకు,ఎంపీపీకి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఏపీఎం దేవరాజు,దివ్యాంగుల సంఘం నాయకులు పల్లం నర్సయ్యలు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగుపై యువజన సంఘాలు గ్రామీణ స్థాయిలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని రెవెల్లి హనుమాన్ యూత్ క్లబ్



సభ్యులు కంటివెలుగుపై ముద్రించిన వాల్‌పోస్టర్‌ను యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్ ఆవిష్కరించగా పలు యువకులు ఇంటింటికి తిరుగుతూప్రచారాన్ని చెపట్టారు. యువకులు దగ్గరుండి కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బిల్లాడి అనిల్‌రెడ్డి, అంతగిరి సతీష్, బందారపు మహేష్, గ్యాజంగి అనీష్,ఊకంటి జితేందర్ రెడ్డి, సిపెల్లి సుమన్, చెగంటి మహేష్, గద్దం మణిదీప్ రెడ్డి, బందారపు మణికంఠ, సీపెల్లి నవీన్, బందారపు మనోజ్, నాంపెల్లి సందీప్, నాంపెల్లి సంతోష్, సుద్దాల సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

### -బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య

కోనరావు పేట,ప్రభాతవార్త



నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం షసహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఖరీదైనా,మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ నిధితో ప్రతి పేదోడికి వైద్య సేవలు పొందెందుకు వీలుటుందన్నారు. గ్రామానికి చెందిన స్వప్నకు రూ.34 వేలు,రాములుకు రూ.28 వేలు,అఖిలకు రూ.14వేలు, రాజుకు రూ.24 వేలు, రాణి రూ.15 వేలు,మురలికి రూ. 12వేలు, రాజయ్యకు రూ. 26వేల చెక్కులను అందజేశారు. ఈ నిధుల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖా, ఎంపీటీసీ వాణీ, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, శంకర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## భూపాలపట్నంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ మేరకు సంక్రాంతి సెలువుల సందర్భంగా వివిధ ప్రాంతాలలో చదువుకుని పండగకు గ్రామానికి చేరుకునే యువత గ్రామంలో ఉండే యువతకు అహ్లాదకరమైన స్నేహపూర్వకమైన క్రికెట్ టోర్నమెంట్‌ను గత పది సంవత్సరాలుగా మండల పరిషత్ ఉపాధ్యాయురాలు మునిగాల విజయలక్ష్మి చందు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూపాలపట్నంలోని సెయింట్ మధర్‌థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 14, 15 తేదిలలో గ్రామస్థాయి క్రికెట్‌టోర్నమెంటును నిర్వహించారు. ఆరు టీములు క్రికెట్ పోటీలలో పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా చొప్పదండి జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ ఏలేటి లావణ్య తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్, మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గోనగా గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళాల వెల్లువ

## -- దాతలను అభినందించిన ఆలయ అభివృద్ధికి కమిటీ



జమ్మికుంట, ప్రభాత వార్త:

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి, సంక్రాంతి పర్వదినాన విరాళాలు అందించిన దాతలను ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు అభినందించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో జీర్ణోదారణ అయిన తర్వాత నూతన ఆలయ అభివృద్ధి కోసం సంజీవిని మల్టీ స్పెషాలిటీ హస్పటల్ వైద్యులు డాక్టర్ ఉడుగుల సురేష్, ముషం సురేష్ రూ. 10,116, ఇమ్మడి శ్రీలత - శ్రీనివాస్ (వాసవి జనరల్ స్టోర్) రూ. 11,116, పొనగంటి మధు(కీ.శ. సంపత్) బ్రిక్స్ రూ. 10,116, పొనగంటి సతీష్ రూ. 10,116, దాసరపు మానస - సమ్మయ్య రూ. 10,116 ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చి సహకరించినందుకు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యనిర్వణ కార్యదర్శి ఆకుల మహేందర్, ఆకుల రాజేందర్, కోశాధికారి మాగంటి భాస్కర్, కార్యదర్శి ముదం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు.

# ఉచిత వైద్య శిభిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




పట్టణంలోని 34వార్డులో మెడికర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు.వైద్య శిభిరంని వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక క్షేత్రం సిరిసిల్ల ప్రజలకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు.పెదవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్,నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భూమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ సమక్షంలో 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆదిశ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువకులు తమ పార్టీలో చేరారని అన్నారు. పార్టీ బలోపేతాని వారు కృషి చేస్తారని,రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వచ్చేలా వారు సాయశక్తుల కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, యువకులు చేకుట మధు,శివరాజు, కొత్తకొండ మధు,అజయ్,రాజు,నితిన్‌లు ఉన్నారు.

# విజయ డైరీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో విజయ డైరీ ఆ గ్రామ పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సీపల్లి మానస మొదటి బహుమతి గెలుచుకోగా, అదే గ్రామానికి చెందిన రామోజు చంద్రమౌళి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయగా అధిక పాలు ఉత్పత్తిని డైరీకి అందించిన వారికి గ్రామ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, చైర్మన్ కల్లెపు కోమల నర్సింహా రెడ్డి, టెస్టర్ నిర్మల, డైరీ సూపర్‌వైజర్ కనికే రాజేందర్‌తో డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మరిమడ్లలో చిరుత సంచారం

## -భయాందోళనలో స్థానికులు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మరిమడ్ల శివారు అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షలు తెలిపారు. మరిమడ్లకు చెందిన వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ నుంచి వట్టిమల్ల మీదుగా మరిమడ్ల గ్రామానికి సాయంత్రం పూట వెళ్లుతుండగా, గ్రామ శివారుల్లో గల అటవీ ప్రాంతమైనా ఎత్తుగడ్డ మైసమ్మ ఆలయం సమీపంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై అటవీ అధికారులు మాత్రం ధృవీకరించలేదు. ఏదిఏమైనా చిరుతపులి సంచరించడంతో స్థానికులతో పాటు వాహనదారులు భయాందోళనలకు గురి అవుతున్నారు.

# ఘనంగా కాటమరాయుని వేడుకలు

కోనరావుపేట,ప్రభావార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో కాటమరాయుని వేడుకలను రైతులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో సంక్రాతి పర్వదినాన్ని పురష్కరించుకోని, రైతులు ప్రతి యేడాది మాదిరిగా ఎద్దులను శుభ్రంగా సాన్నం చేయించి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. అనంతరం కాటమరాయునికి రైతులు ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రతి యేటా ఎద్దు, ఎవుసం చల్లంగా చూడాలని స్వామి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో పెద్దమ్మ బోనాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆదివారం ముది రాజ్ కులస్థులు అంగరంగ వైభవంగా పెద్దమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో ఉన్న సుమారు 300 ముదిరాజ్ కులస్థులు తమ ఆరాధ్య దైవానికి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా మహిళలు తమ కుటుంబాలను ఆయురారోగ్యాలతో చూడాలని పెద్దమ్మకు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగలకు తిరుపతిరెడ్డి,నల్ల మనోహర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,స్థానిక సర్పంచ్ ఆడపు శ్రీదేవి, రాజు,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామ చంద్రరెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్,బంగారు రమేష్,సదానందం, చిలువేరు శ్రీనివాస్, రానవేన క్రాంతి,బండారి ఓదెలు,ముదిరాజ్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రామలింగేశ్వర స్వామి జాతర వాల్ పోస్టర్ అవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని రామలింగేశ్వర స్వామి 46వ జాతర వాల్ పోస్టర్‌ను నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ సోమవారం అవిష్కరించారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 21న నాయి బ్రహ్మణ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గుకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణ,కేడిసిసి బ్యాంక్ కమాలకర్,మాజి కౌన్సిలర్ దార్ల సందీప్,కత్తెర దేవదాస్,బిఆర్ఎస్ సీనాయర్ నాయకులు గుడ్ల బాలకిషన్,కొండ శ్రీనివాస్,మధు,సిరిసిల్ల నాయిబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాపెల్లి దేవదాస్‌ను పరమర్శించిన కొండురి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాపెల్లి దేవదాస్‌ని సోమవారం ఇంటికి వెళ్లి అరోగ్య పరిస్థితులను నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ అడిగి తెలసుకున్నారు.త్వరలోనే పూర్తి స్థాయిలో అనారోగ్య పరిస్థితుల నుండి కోలుకొని ఆరోగ్యవంతమైన జీవతం గడపాలని అన్నారు.వీరి వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,వీరబత్తిని కమలాకర్, కౌన్సిలర్ రాజిరెడ్డి,సందీప్,కొండ శ్రీనివాస్,రినా బాబా,మధు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు ధ్వంసం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన బండి శంకర్‌కు ఇళ్లు శనివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది. బండి శంకర్ తన ఇంటిని మహారాష్ట్ర నుంచి వచ్చిన ఒక కూలీకి కిరాయికి ఇచ్చాడు. ఈ క్రమంలో ఆ కూలి ఇంట్లో లేని సమయంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై పేలింది. ఇంటి పైకప్పుతోపాటు ఇంటి గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. శనివారం రాత్రి 10గంటలకు గ్రామస్థులు అందరూ నిద్రలో ఉండగా భారీ శబ్ధం రావడంతో గ్రామస్థులందరూ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. అక్కడ ఏం జరిగిందోనని భయాందోళనకు గురైన గ్రామస్థులు ఇండ్ల నుంచి బయటకు వచ్చి చూసే సరికి ఇళ్లు ధ్వంసం అయ్యి ఉందని, సర్పంచ్, ఎంపిపికి సమాచారం వారు ఇచ్చారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, సంఘటన స్థలాన్ని వారు పరిశీలించి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. నష్టపోయిన బాధితున్ని ప్రభుత్వపరంగా ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్‌రెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని లక్కేపూర్ గ్రామంలో యువ నాయకుడు మేదరవేని రవికుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బిజెపి క్రికెట్ కప్ విజేతలకు బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి సోమవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో తొడ్పాడు



అందిస్తాయని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాలుగా మంథని ప్రాంతంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఈసారి తనకు అవకాశం వస్తే సిటి తరహాలో క్రికెట్ కోచింగ్ క్యాంపులను ఏర్పాటు చేస్తామ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా కారులను వెలికితీయటానికి టోర్న మెంట్లు ఎంతో ఉపయోగ పడుతా యన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ఇంఛార్జీలు చిలువేరి సతీష్‌కుమార్, తోట మధూకర్, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న కొండగట్టులో వారాహి పూజలకు పవన్ కళ్యాణ్ రాక

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు ఆయన వారాహితో సాంప్రదాయ పూజలు నిర్వహణకు ఈనెల 24న మంగళవారం కొండగట్టు అంజన్న క్షేత్రానికి పవన్ కళ్యాణ్ బయలుదేరేందుకు సిద్ధం అయినట్లు తెలిసింది. గత నెల రోజులుగా కొండగట్టు అంజన్న సన్నిధీలో పవన్ కళ్యాణ్ వారాహికి వాహన పూజకు వస్తారని ప్రచారం జరిగినప్పటికి కొండగట్టులో భక్తులు రద్ధీతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానుల రద్ధీతో ఇతర కారణాల చేత వాయిదా పడినట్లు తెలిసింది. పవన్ కళ్యాణ్ ఇది వరకే పలు సందర్భాల్లో వేదికలపై తన వారాహి తో కొండగట్టు అంజన్న క్షేత్రం నుండి యాత్ర ప్రారంభిస్తానని ప్రకటనలు కూడా చేశారు. తాను గతంలో కొండగట్టుకు వచ్చి స్వామివారిని దర్శించుకున్న తర్వాత అత్యంత ప్రమాద విద్యుత్ తీగల బారి నుండి స్వామివారి దయ వల్ల బయటపడ్డానని, అత్యంత మహిమ గల శ్రీ స్వామివారి సన్నిధీ నుండి తిరిగి తన వారాహితో రాజకీయ యాత్ర జరుపుతానని ప్రకటించారు. కాగా 24న వారాహి పూజ అనంతరం తెలంగాణ ప్రాంతం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, తెలంగాణలో అనుసరించాల్సి న వ్యూహ్యంపై చర్చిస్తారని సమాచారం.

### కొండగట్టు తర్వాత 32 నరసింహా క్షేత్రాల యాత్ర....

కాగా కొండగట్టు అంజన్న దర్శించుకున్న అనంతరం అదే రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయాన్ని కూడా దర్శిస్తారని జనసేన అధ్యక్షులు, రాజకీయ కార్యదర్శి హరి ప్రసాద్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 32 నరసింహ క్షేత్రాల యాత్రలో భాగంగా ధర్మపురి స్వామివారి దర్శనం ప్రత్యేక పూజలు



అనంతరం ఈ యాత్ర మొదలవుతుందని పేర్కొన్నారు. మిగిలిన 31 నరసింహ క్షేత్రాలను సందర్శిస్తారని ఆ ప్రకటనలో వివరించారు.

# అక్రమ వేబ్రిడ్జీని నిలిపివేయాలని ఆర్‌అండ్‌బి డిఇకి ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్‌అండ్‌బి రహాదారిని ఆనుకొని ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టిన వేబ్రిడ్జీని నిలిపివేయాలని ఆర్‌అండ్‌బి డిఇ సయ్యద్ ఫక్రోద్దిన్‌కు సర్పంచ్ సముద్రాల రమేష్ సోమవారం ఫిర్యాదు చేశారు. సందరెల్లి శివారులోని సమ్మక్క సారలమ్మ గద్దెల పక్కన గల ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కకన ఎలాంటి అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు వేబ్రిడ్జీ కాంటాను నిర్మించారని ఆ వినతిలో తెలిపారు. అడవీ శ్రీరాంపూర్ ఇసుక క్వారీ వద్ద నిర్మించాల్సిన వేబ్రిడ్జీ కాంటాను ఖమ్మంపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయడం సరికాదని ఆ వినతిలో తెలిపారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన బోర్‌వెల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నూతన బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, ఎంపిటిసి పందిళ్ల లక్ష్మణ్, తోట నర్సమ్మ శ్రీనివాస్, జక్కుల రుక్కమ్మ లక్ష్మిరాజం, మందాల సరోజన రాంరెడ్డి, లక్ష్మిరాజం తదితరులున్నారు.

# పండగలకు ప్రత్యేక గుర్తింపునిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఘనంగా ఏసుక్రీస్తు వాగ్దాన పండగ**

**- పాల్గోన్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండిప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పండగలకు ప్రత్యేకమైన గుర్తింపును ఇస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని జిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో హోలిషాలోమ్ చర్చి బిషప్ డా. శాంతి కుమార్ అద్యక్షతన దహించు అగ్ని మినిస్ట్రిస్ వ్యవస్థపకులు డా. థామస్ శిబాచే నిర్వహించిన సువార్త స్వస్థత పండగ కార్యక్రమానికి అథితిగా హజరై మాట్లాడారు. క్రిస్‌మస్ పండగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ క్రిస్టియన్ సోదరి సోదరులకు అందరికి నూతన వస్త్రాలను పంపిణి చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. హిందువుల పండగలైన దసరాకు మహిళలకు మన రాష్ట్ర ప్రభుత్వమే చీరలను అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రార్థించి కెసిఆర్ పిఎమ్ కావాలని ప్రార్ధనలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్, పాల్గోన్నారు.

# భూలక్ష్మి దేవి బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు


మంథని రూరల్ - ప్రభాతవార్త



సం క్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని గుంజపడుగు గ్రామంలోని భూలక్ష్మిదేవీ ఆలయంలో ముదిరాజ్ కులస్థులు నిర్వహించిన బోనాల వేడుకల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలునిర్వహించారు. బోనాలు నిర్వహిస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారికి భక్తి శ్రద్దలతో బోనాలు నిర్వహిస్తున్న ముదిరాజ్ కులస్థుల పూజలతో ఈప్రాంతం అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు మాజీ సర ్పంచ్ ఊదరి లచ్చున్న, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, నాయకులు లక్కేపురం రాజేందర్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, మంథని కౌన్సిలర్ పెండ్రు రమసురేశ్‌రెడ్డి, తోకల మల్లేశ్, రాంరాజశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



మకర సంక్రాంతి పర్వదిన వేడుకలు ఆదివారం జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు తమ ఇళ్ళ ముందు అలుకు చల్లి రంగు రంగులతో అందమైన ముగ్గులు వేసి, ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు పెట్టారు. మహిళలు తమ ఇళ్ళలో నోములు నోముకున్నారు. తాము నోముకున్న నోములను ఇతరుల ఇళ్ళకు వెళ్ళి మహిళలకు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నువ్వుల పిండి నోటితో పెడుతూ నువ్వులు తిని నూరేళ్ళు బతుకు, తీపి తిని తియ్యగా మాట్లాడు అన్నారు. దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సిఎం చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ఐదవ వార్డు లోని ఇందిరానగర్ కాలనీ ప్రజలకు అంబేద్కర్ సామూహిక భన నిర్మాణానికి నిధులు కేటాయించడంతో కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి ఆద్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావుకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ల చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న పాలకులు ఇక్కడ అంబేద్కర్ సామూహిక భవన నిర్మాణానికి పట్టించుకోలేదని ఎమ్మెల్యేను అడడగానే సత్వరమే నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీకర్, స్వామి, అంజయ్య, నర్సయ్య, లెజెండ్ యూత్ అద్యక్షులు గణేష్,ప్రేమ్‌కుమార్, వంశీ, పాల్గోన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మండలంలోని పెద్దకల్వల గ్రామానికి చెందిన అడిచెర్ల మల్లేశంకు మంజూరైన 1.50లక్షల రూపాయల విలువజేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, సలేంద్ర రాములు, యూత్ మండల అధ్యక్షుడు కొయ్యడ విక్రం, నర్ల సాయి, రాకేష్, అడిచర్ల రమేష్ తదితరులున్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు





**సిరిసిల్ల బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పట్టణాలతో పాటు గ్రామాలలో సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో సంక్రాంతి పండుగ రోజున ముగ్గులు అందరిని అలరించాయి. మహిళలు, యువతులు ఉదయం తమతమ ఇండ్ల ముందు అందమైన రంగవల్లులు వేయడం



కనిపించింది. కొత్తబట్టలు దరించి కుటుంబ సభ్యులంతా కలిసి ఈ పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఊరువాడా, పట్టణాలు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. పండుగ సందర్భంగా ఇండ్ల ముందు వాకిళ్ల రంగవల్లులతో నిండిపోయాయి. పిండి వంటలతో ఘుమఘుమలాడగా కుమారులు, కుమార్తెలు,, అల్లుల్లు, కోడల్లు, మనువరాల్లు, మనువలతో ఇండ్లు సందడిగా మారాయి. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పట్టణంలోని విద్యానగర్‌లో సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆ వార్డులోని మహిళలు తమ ఇండ్ల వద్దనే పెద్ద ఎత్తున ముగ్గులను వేశారు. ముగ్గుల పోటీల కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణిలు పాల్గొని ముగ్గులను పరిశీలించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి బొల్లి నిఖిత రామ్మోహన్, రెండవ బహుమతి బూట్ల స్వప్న శ్రీనివాస్, మూడవ బహుమతి చేరాల లావాణ్య ప్రసాద్‌లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొల్లి రామ్మోహన్, తిరుపతి రెడ్డి, దర్మారెడ్డి, రాజేందర్, వెంకటేశం, దేవేందర్, శంకర్, కరుణాకర్‌రెడ్డి, రత్నాకర్, మల్లికార్జున్‌రావు, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌పిట్ క్రషర్, స్ప్రెడర్‌ల కన్వేయర్ టేక్నాలజీ అద్బుతం : నవీన్ జిందాల్

**రామగిరి, జనవరి15, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో ఇన్‌పిట్ క్రషర్, స్ప్రెడర్‌ల కన్వేయర్ టేక్నాలజీ అద్బుతమని జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటేడ్ కంపెనీ చైర్మెన్ నవీన్ జిందాల్ సోమవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో వినియోగంలో ఉన్న ఇన్‌పిట్ క్రషర్, స్ప్రెడర్‌ల కన్వేయర్‌ను ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్బంగా ప్రాజేక్టు అధికారి మచ్ఛ్యగిరి నరేందర్ తదితర వివరాలను వెల్లడించారు. అనంతరం ఏరియా జీయం కార్యలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు విషయాలను తెలుసుకున్నారు. ఈసందర్బగా ఆయన మాట్లాడారు. 1994సంవత్సరం నుంచే అద్బుతమైన టేక్నాలజీని వినియోగింస్తూ దూసుకెళ్లడం ఆనందనీయమన్నారు. దీనిలో వచ్చే నష్టాలు, లాభాలను తెలుసుకొని అస్ట్రేలియా, మోజాంబియా దేశాల్లోని తమ గనుల్లో వాడటంకు పరిశీలింస్తున్నట్ల తెలిపారు. ఈసమావేశం అనంతరం ఆయనను జీయం



టీవిరావుతో పాటు సంబంధిత అధికారులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కోల్ ఇండియా మాజీ సీఎండీ ఏకె ఝూ, కపిల్ ధగత్, ఓంప్రకాష్, రాజేష్ బన్వాలా బృందం, ఏరియాలోని అధికారులు ఎలీషా, శ్రీనివాసులు, నాగరాజు,చంద్రేశఖర్, లక్ష్మణ రాజు, తదితరులున్నారు.

# ప్రతి పేద వానికి కార్పోరేట్ వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం


### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమంని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన 62మందికి రూ.15.75లక్షల విలువచేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాకారం అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కేవలం ఓట్ల యంత్రాలుగానే చూశారని నేడు వారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మునిస్పల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు ఆయా మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ధర్మారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సోమవారం చైర్మన్ కటంగూరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కటంగూరి శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిళి, డైరెక్టర్లు మహేష్, భాస్కర్, పొన్నం వెంకటరమణ గౌడ్, ప్రసాద్, పోల్నేని జగజీవన్ రావు, పూరెల్ల భద్రయ్య, పాత ఈశ్వరమ్మ, మాజీ సర్పంచులు పోలు సమ్మయ్య, పైడిపల్లి ఆంజనేయులు, మారెపల్లి మల్లయ్య, మారేపల్లి అజయ్ కుమార్, మారపల్లి రామస్వామి, పాత రఘుపతి, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, బిజెపి నాయకులు, పోలు బిక్షపతి, ఆమ్ ఆద్మి పార్టీ ఎండి ముస్తఫా, కార్యాలయం సిబ్బంది, సీఈవో శ్రీనివాస్, పాత శంకర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ తరహాలో త్వరలో మంథనిలో క్రికెట్ కోచింగ్ క్యాంపు

### - గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికితీయటమే లక్ష్యం - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను వెలికితీసి వారికి హైదరాబాద్ తరహాలో క్రికెట్‌లో కోచింగ్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఐపిఎల్, దేశవాలీ రంజీట్రోఫీ, దేశానికి ప్రాతినిత్యం వహించే క్రికెట్ క్రీడాకారులుగ తీర్చిదిద్దటానికి తనవంతు కృషిచేస్తానని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే అన్నారు.మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన నియోజకవర్గం స్థాయి శ్రీపాద క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన ఆదివారం బహుమతులు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో క్రీడాకారుల కోసం అన్నివిధాలుగా తాను ముందుండి వారికి అవసరమైన పనులు చేయటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే నిధుల నుండి మైదానంలో క్రీడాకారుల కోసం వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం రూ.10లక్షలు కేటాయించామని వాటి పనులు మార్చిలోపు పూర్తిఅయ్యే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. అదేవిధంగా క్రికెట్ క్రీడాకారుల కోసం మంథనిలో హైదరాబాద్ తరహాలో రెండు పర్మినెంట్ క్రికెట్ కోచింగ్ క్యాంపులను నెట్స్‌తో పాటు ఏర్పాటు చేసేవిధంగా చూస్తామని దానిలో ఇద్దరు కోచ్‌లను కూడ నియమించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా ప్లేగ్రౌండ్ నెట్స్ క్రికెట్ కోసం కావల్సిన సామాగ్రిని ఏర్పాటు చేయటానికి త్వరలో ఒక బృందం రానున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చేవిధంగా తన తండ్రి శ్రీపాదరావు ఆశయం మేరకు తాను నిరంతరం కృషిచేస్తానన్నారు. మన ఊరుమనకోచింగ్ సెంటర్‌ను గ్రూప్ పరీక్షలు రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టోర్నమెంట్ విజేతగా నిలిచిన అటాక్ విలన్ టీంకు రూ.1లక్ష నగదుతో పాటు మెమెంటోను రన్నర్ జట్టు బోయినిపేట లెవన్ జట్టుకు రూ.50వేల నగదుతో పాఉట మెమెంటోను అందించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసిఅధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్స్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, ముత్తారం మండల అధ్యక్షుడు రామూర్తి కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, శేఖర్, మంథని సత్యం, సీమంతుల ఓదెలు, పోలు శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తండ్రిపై మమకారం చాటుకున్న కొడుకు సాంబారి శ్రీకాంత్

### - 12 నెలలుగా అన్నదానం

**చొప్పదండి ప్రభాతవార్త:** నాన్న చేతులో చిన్నప్పుడు అల్లరుముద్దుగా పెరిగిన మదురజ్ఞాపకాలు, చదువుకునే సమయంలో తండ్రి కష్టపడి చెమటోర్చి రూపాయి రూపాయి కూడబెట్టి చదువులకు సహాయపడ్డ నాన్న కష్టాన్ని చవి చూసిన ఆ కన్న కొడుకు తండ్రి మీద ఉన్న మమకారంతో తండ్రి మరణించడంతో తీవ్ర మనోవేదనకు దిగ్భ్రాంతికి లోనై తన తండ్రి పేరుతో గత 12 నెలలుగా ప్రతి నెల నిరుపేదలకు అన్నదానం చేస్తూ తండ్రిపై తన లో ఉన్న అనురాగాన్ని అప్యాయతను చాటుకుంటూ సమాజంలో ఒక వ్యక్తిగా నిలుస్తున్నారు. చొప్పదండి పట్టణానికి చెందిన సాంబారి శ్రీకాంత్ ప్రస్తుతం ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులో బ్యాంకు మేనేజర్‌గా విధులను అందిస్తున్నారు. ఆయన తండ్రి 17 జూన్ 2022న ఆనారోగ్యంతో మరణించాడు. అప్పటి నుండి నేటి వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 500 మంది నిరుపేదలకు అన్నదానం చేస్తున్నారు. దూళికట్ట సమీపంలోని ముప్పిరితోట గ్రామం నుండి ఆయన తండ్రి చొప్పదండికి జీవనోపాధి కోసం వచ్చి మొదటగా పాలేరుగా పని చేసి స్థానికంగా ఉన్న ఒక సినిమా థియెటర్‌లో చిన్న హోటల్ నడిపించుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వారికి ముగ్గురు కుమారులు తిరుపతి, శ్రీకాంత్, రాము ఒక కుమార్తె లలిత. ఆ చిన్నపాటి హోటల్ నడిపించుకుంటూ పోషించేవాడు. స్థానికంగా ఉన్న సినిమా థియెటర్ మూత పడడంతో కొద్ది రోజులు కూలి పనులకు వెళ్లి ఆటు తర్వాత కర్ర వ్యాపారంలో స్థిరపడి ఆకాల మరణంచెందాడు. తన తండ్రి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని చదివించారని తండ్రిపై ఉన్న మమకారంతో సామాజిక సేవ చేస్తూ నిరుపేదలను ఆదుకోవాలనే జీవిత లక్ష్యంతో ముందుకువెళ్తున్నారు. ప్రస్తుతం ఆయన బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న గత 12 నెలలుగా కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు ఒక స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో ఆయన స్వంత ఖర్చులతో అన్నదానం చేయడం హర్షనియమని పలువురు కొనియాడుతున్నారు. ఎప్పుడు సమాజానికి మంచి చేస్తూ నలుగురికి సేవ చేయాలని మా నాన్న నాకు నేర్పేవాడని శ్రీకాంత్ కన్నీటి పర్యంతమయ్యారు.



# క్రీడల్లో యువత గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయిలో రాణించాలి

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని టిపిఎల్-2 నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలకు ఆదివారం బహుమతులను ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానంగా చూడాలని పేర్కొన్నారు. అలాగే ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ సహకారంతో క్రీడా మైదానానికి స్థలం కేటాయించేలా కృషిచేస్తామన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళలా నా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం ఎంపీటీసీ కోడి అంతయ్య మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటూ సహకారం అందిస్తానని తెలిపారు. క్రికెట్‌తో పాటు కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఎప్పటికి నిర్వహిస్తానని, క్రీడాకారులకు ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం,



మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్, పద్మనగర్ వార్డు సభ్యులు బెంద్రం పవన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కోడం రమేష్, బండి జగన్, జిందం సంతోష , నేరెళ్ల అనిల్, ఎగుర్ల కనకరాజు,ప్రశాంత్, రాపల్లి ప్రదీప్, కదారి నవీన్‌రెడ్డి, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

**- చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్**

**చందుర్తి, ప్రభాతవార్త :**

గ్రామీణ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు జడ్పిటిసి ఆర్థిక చేయూత అందించారు. ఈ క్రీడా పోటీలను జడ్పిటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం కూడా క్రీడల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని మల్యాల గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ టోర్నమెంట్‌లో 16 జట్లు పాల్గొన్నాయి. ఇందులో ప్రథమ బహుమతి సనులు, ద్వితీయ బహుమతి మల్యాల, తృతీయ బహుమతి నర్సింగాపూర్ గెలుపొందగా ప్రథమ బహుమతి 3 వేలు, ద్వితీయ బహుమతి 2 వేలు, తృతీయ బహుమతి 1000 రూపాయలు నగదుతో పాటు



షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గటు లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ పడిగెల గౌతమి, నాయకులు శ్రీనివాస్, గొర్రె ఆనందం, ఎన్నం శ్రీధర్, లోకోజు సతీష్, లక్కో పూజిత బాబు, పులి రాజేందర్, స్వామి, కృష్ణ, మధన్‌రావు, మధుసూదన్, సుధాకర్, మధు, శ్రీనివాస్, రమేష్, రాజు, దివ్యసాగర్, ముకేష్, సాయికృష్ణ, రాములు, గంగాధర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఫిట్స్‌తో భక్తుడు మృతి



**వేములవాడ, ప్రభాతవార్త :**

నిజాంసాగర్ గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తి ఫిట్స్ వచ్చి రాజన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయం ముందు మృతిచెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నిజాంసాగర్ గ్రామానికి చెందిన సాయిలు కుటుంబం రాజన్న దర్శనానికి వచ్చిన నేపథ్యంలో ఒక్కసారిగా భక్తుడికి ఫిట్స్ రావడంతో మృతిచెందాడు. ఫిట్స్‌తో పడిపోయి 30 నిమిషాల నుండి కొట్టుమిట్టాడిన ఎవరూ పట్టించుకోకపోవడంతో సకాలంలో వైద్యం అందకపోవడంతో భక్తుడు మృతిచెందాడని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించిన వైద్యశాల మూసివేసి ఉండడం వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్లనే భక్తుడు మృతిచెందినట్లు ఆయన పేర్కొన్నాడు. ఆలయానికి కనీసం ప్రథమ చికిత్స అందించే నాథుడు లేకపోవడం భక్తుడు మృతిచెందడానికి కారణమైంది. పూర్తి నిర్లక్ష్యం వహించిన ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు.

# అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ యాస శ్రీనివాస్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. శ్రీనివాస్ కిడ్నీ వ్యాధి, కామెర్ల వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సోమవారం శ్రీనివాస్ అంత్యక్రియలు చందుర్తిలో నిర్వహించారు. ఎంపిడివో రవీందర్, టెక్నికల్ అసిస్టెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ధనుంజయ్, ఉపాధిహామీ ఏపీవోలు రాజయ్య, అరుణ, జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.

# సిఐ కిరణ్‌కుమార్‌కు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి సిఐగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్‌ను సోమవారం స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు పిట్టల బాబు, గిరి, దేవస్వామి, విజయ్ తదితరులు సీఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పండుగపూట విషాదం.

**- ఉరివేసుకొని తల్లి కొడుకు ఆత్మహత్య**

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన కొండవేణి మల్లవ్వ(51), కొండవేణి కనకయ్య(33) ఇద్దరూ ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. మృతురాలి భర్త దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం దేవయ్య తన గొర్రెల కాసేందుకు ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకునేసరికి ఇంటి ముందు తలుపులు వేసి ఉండగా వెనుక దర్వాజా నుండి వెళ్లిఇంట్లో చూడగా దూలానికి తన భార్య కొడుకు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నారని తెలిపాడు. తన కొడుకు కనకయ్యకు గతంలో పిల్లలు పుట్టడం లేదని ఆసుపత్రిలో చూపించినా పిల్లలు పుట్టే అవకాశం లేదని తన కోడలు పుట్టింటికి వెళ్లిందని ఈ క్రమంలో నా భార్య కొడుకు సంసారం ఏమైపోతుందేమోనని తీవ్ర మనోవేదనతో జీవితంపై విరక్తి చెందిన ఎవరూలేని సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజన్న సేవలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామివారిని సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.

# ఇరువర్గాల మధ్య భూతగాదాలో చెలరేగిన ఘర్షణ

**- గొడ్డళ్ళు, కట్టెలతో పరస్పర దాడులు**

**- ముగ్గురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలో భూకక్షలతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మండలంలోని అంకుసాపూర్, రామన్నపల్లె గ్రామాలకు చెందిన ఇరు వర్గాల మధ్య రామన్నపల్లెలో ఆదివారం చెలరేగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. రామన్నపల్లెకు చెందిన బాధితుడు గుండవేని మహేష్ తెలిపిన వివరాల ప్రకారం అంకుసాపూర్‌కు చెందిన జడల శ్రీధర్, జడల శేఖర్, జడల చందు, జడల సంజీవ్, జడల లచ్చయ్య, జడల శ్రీకాంత్ మరియు ఇతరులు గతంలో తన చిన్నాన్న గుండవేణి ముత్తయ్య జడల శేఖర్‌పై కేసు పెట్టినందుకు గాను ఇరు కుటుంబాల మధ్య భూ వివాదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో గుండవేణి ముత్తయ్యను సదరు వ్యక్తులు దుర్భాషలాడగా తనకు ఫోన్‌లో సమాచారం తెలుపడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి తన తోబుట్టువులు నరేష్, రాజులతో కలిసి వెళ్లినట్లు మహేష్ తెలిపాడు. పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నంలో నిందితులు వినకుండా కర్రలు, రాడ్‌లు, గొడ్డళ్లతో దాడి చేయగా రాజు తలపై రక్తస్రావంతో గాయాలు కాగా, నరేష్ తలపై శరీరంపై గాయాలు అయ్యాయి. అలాగే గుండవేణి ముత్తయ్య, మహేష్‌లకు సైతం గాయాలు అయ్యాయి అని బాధితుడు తెలిపాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన దసరానాయక్ తండాలో విద్యుత్ షాక్‌తో గుగులోతు మంగ్యా నాయక్(45) అనే వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే మంగ్యా నాయక్ తప్పి పోయిన మేకలను వెతుకుతూ ఆదివారం రాత్రి అటవీ ప్రాంతంలో సుమారు 10 గంటల సమయంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల కారణంగా షాక్‌కు గురై మరణించాడు. మృతునికి భార్య లక్ష్మి, కూతురు లలిత, రోజా, కుమారుడు తరుణ్ ఉన్నారు. పెద్ద కూతురు భర్త ఏడాది క్రితం మరణించగా తన కూతుర్ని తానే పోషిస్తున్నాడు.

# సర్పంచ్ మృతిపట్ల జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు సంతాపం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ కనకట్ల బాలయ్య మృతిపట్ల జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు విచారం వ్యక్తం చేశారు. సోమవారం బాలయ్య మృతదేహానికి పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. బాలయ్య మృతి చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి యాగశాల పనుల పరిశీలన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రతిష్ట, కళ్యాణోత్సవ యాగశాల పనులను వేద పండితులు డింగరి ప్రవీణాచార్యులు, ఫణి శర్మలు, కౌన్సిలర్లు భోగం సుగుణ (వెంకటేష్), దయ్యాల శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల మహేందర్, ఆకుల రాజేందర్, మాగంటి భాస్కర్, గట్టయ్య స్వామి, ముదాం తిరుపతి, బిట్ల చిరంజీవి, పంజాల అనిల్, ముదాం రవి, ఆకుల అఖిల్, వేముల అజయ్, ధరణి, సన్ని, జవాజీ ప్రశాంత్, గాజుల శివ, గుర్రపు శ్రీకాంత్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



**-- శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ట ఆహ్వాన పత్రికల పంపిణీ...**

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈనెల 22 నుంచి 24 వరకు జరుగు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.

# మల్యాలలో 18 నుండి శ్రీ మార్కండేయ స్వామి దీక్షలు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:

శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి పురస్కరించుకుని ఈనెల 18 నుండి 29 వరకు 11 రోజులు శ్రీ మార్కండేయ స్వామి దీక్షలు చేపడుతున్నట్లు మల్యాలలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ ఒక ప్రకటనలు తెలిపారు. మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఈనెల 24న భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మార్కండేయ భక్తులు దీక్షలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటుగా దీక్షలు స్వీకరించే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఆలయంలోని అర్చకులు శ్రీకాంత్‌ను సంప్రదించి దీక్షపరులు తమ వివరాలను తెలియజేయాలని కోరారు.

# శబరిమలలో రుద్రంగి గురుస్వామి సేవలు

రుద్రంగి, ప్రభాతవార్త :



కేరళలోని శబరిమల అయ్యప్ప సన్నిధిలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన చెలుకల తిరుపతి గురుస్వామి అయ్యప్ప దీక్షాపరులకు సేవ చేస్తూ తన సేవాభావాన్ని చాటుకున్నారు. 41 రోజుల కఠిన దీక్ష అనంతరం అయ్యప్ప దీక్షాపరులు శబరిమలకు అయ్యప్ప దర్శనం కోసం వెళ్తుంటారు. ప్రతి సంవత్సరంలాగే ఈ యేడు కూడా రుద్రంగి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి దాదావు 250 మంది దీక్షాపరులు అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనానికి వెళ్లగా వారికి శబరిమలలో ఉండటానికి నివాసం, భోజన సౌకర్యాల ఏర్పాట్లపై అవగాహన కల్పిస్తూ పలువురికి సేవ చేస్తూ తన సేవాభావాన్ని చాటుకుంటున్నాడు. ఈ సందర్భంగా తిరుపతి ఫోన్‌లో మాట్లాడుతూ తను 25వ సారి అయ్యప్ప మాల ధరించినట్లు, ప్రతిసారి శబరిమల వెళ్తూ అయ్యప్పస్వామి అనుగ్రహంతో సేవ చేస్తున్నట్లు తెలిపారు. శబరిమల వెళ్లిన వారిలో ఎర్రం వెంకటేష్, లక్కాకుల అనంతచారి, టి.శశిధర్‌రావు, జి.మనిసాయి, పి.శ్రీనివాస్, కె.విఠల్, జి.మణి, ఎ.గంగనర్సయ్య తదితరులు ఉన్నారు.

# పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలయ్యకు సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని విజ్డమ్ జూనియర్ కళాశాలలో ఇటీవల పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కోడిగూటి మొగిలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ మాట్లాడుతూ.... ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షన్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని మొగిలయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ల సంఘం మండల అధ్యక్షులు మోహన్ రావు, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు బి. ప్రభాకర్, జి. లక్ష్మణ్ దాస్, టి. భావన, రుషి, కోమురెల్లి, శ్యామ్‌సుందర్, పెన్షన్ల సంఘం సభ్యులు సురేందర్, చంద్రయ్య, మల్లయ్య, సాంబయ్య, రాజయ్య, మురళి, రాజేశ్వర్ రావు, రామ్‌చంద్రం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు నిత్యవసర సరుకుల పంపిణీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలనూరి మధు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం ప్రథమ వర్ధంతి సందర్భంగా మృతుని డిగ్రీ క్లాస్ మిత్రబృందం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి, వారికి 30వేల రూపాయల విలువైన నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బీరువా, 25 బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం అజీమోద్దిన్, పులి అనిల్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో, ఎంపిడివో, ఎంఆర్‌వో**

ముధోల్, ప్రభాతవార్త :



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో ఇద్రిస్ ఘోరీ, ఎంపిడివో సురేష్ బాబులు సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం ముధోల్ మండల కేంద్రంలోని పశుపతినాథ్ ఆలయంలో కంటి వెలుగు కోసం చేస్తున్న ఏర్పాట్లను మండల అధికారులు, వైద్యులతో కలిసి పర్యవేక్షించారు. మండలంలోని అన్ని గ్రామాలలో జనవరి 18న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్యామ్‌సుందర్, మెడికల్ ఆఫీసర్ ఆకాష్, డా.ఆస్రర్ సిద్దిక్, డా.నరేష్, ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి అమీర్‌ఖాన్, స్థానిక సర్పంచ్ రాజేందర్, వెంకటాపూర్ ఉప సర్పంచ్ సంజీవ్, వైద్య అధికారులు , హెల్త్ సూపర్‌వైజర్ రోజా, కంటి వైద్యులు చెరుకు రాజ్యం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షుడు డా.చాతరాజు, దుర్గప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

**అధికారుల నిర్లిప్తత,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం శాపంగా మారింది**

**పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేలు నష్ట పరిహారం అందించాలి**

**మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలి**

**రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దు**

**విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

బీర్‌పూర్,ప్రభాతవార్త :



రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి ప్రభుత్వానిదే బాధ్యతని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.బీర్‌పూర్ మండలం రేకులపల్లిలో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరగడం ప్రభుత్వానిదే బాధ్యతని,రోళ్లవాగు ఆయకట్టు కింద సాగు చేయని భూములను సర్వే చేయాలని,రైతులకు ఎకరానికి రూ. 20వేలు పరిహారం అందించాలని,రోళ్లవాగు తెగిపోవడంతో కోట్లాది విలువైన మత్స్య సంపద కొట్టుకుపోయింది. కేంద్ర,రాష్ట్రాల సమన్వయ లోపంతో రైతులకు నష్ట పరిహారం అందలేదని, మత్స్య సంపద కొట్టుకుపోయి ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష పరిహారంగా ఇవ్వాలని అన్నారు. బీర్‌పూర్ రాజుల చెరువును రోళ్లవాగు ప్రాజెక్టుగా, 0.25 టిఎంసీ సామర్థ్యంతో ఎస్ఆర్ఎస్‌పి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా రూపొందించామని, 2014 లో మొదటిసారి సిఎం కెసిఆర్ వచ్చినప్పుడు మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదనలతో మంజూరు చేశారని,రోళ్లవాగును 2017లో రూ.60 కోట్లతో నవీకరణ పనులు చేపట్టగా,నాలుగేళ్ల గుడుస్తున్నా పూర్తి కాలేదన్నారు. అధికారుల నిర్లిప్తత,కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోయాయని,రోళ్లవాగు ప్రాజెక్టు తెగిపోవడంతో వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంట నష్టపోయారని, మత్స్య సంపద కొట్టుకుపోయి, మత్స్యకారులకు ఉపాధి కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ నష్ట పరిహారం ప్రతిపాదనలు పంపలేదని, కేంద్ర, రాష్ట్రాల సమన్వయ లోపంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసు కుంటూ రైతులను నష్టపరుస్తున్నారని, పునర్నిర్మాణం పనుల్లో జాప్యంతో వేలాది భూములు బీడు భూములుగా మారాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జనవరి 5 తారీఖు నాటికే పనులు పూర్తి చేసి నీరందిస్తామని చెప్పడంతో రైతులు నార్లు పోసుకున్నారని, అధికారులు, నాయకులు తలో మాట చెబుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.

**రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలి...**

రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దు.... రోళ్లవాగు సామర్థ్యం 0.25 టిఎంసి నింపేందుకు 15 రోజులు పడుతుందని,నీరు ఎప్పుడు అందిస్తారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ జనవరి 15,అడిషనల్ కలెక్టర్ జనవరి 20కి అందిస్తామని చెప్పడంతో రైతులు నార్లు పోసుకొని నీళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్సీ అన్నారు.ప్రాజెక్టు నిర్మాణ జాప్యాన్ని,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 23న బీర్‌పూర్‌లో రైతులతో మహాధర్నా చేపట్టనున్నామని ఎమ్మెల్సీ తెలిపారు.పార్టీలకు అతీతంగా రైతులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రామచంద్రరెడ్డి,వైస్ ఎంపిపి లక్ష్మణ్‌రావు,గొడిసెల జితేందర్ యాదవ్,పాత రమేష్,భూమ్‌రావు, సంపత్,సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు,జోగి రెడ్డి,అక్కినపెల్లి సంపత్ పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతికి ప్రభుత్వం పెద్దపీట

### జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,ప్రభాతవార్త :

ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట నిస్తుందని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. సోమవారం జైనూర్ మండలంలోని గౌరి దేవుగూడ గ్రామంలో కొలువై ఉన్న జల్కర్‌దేవి, జంగుబాయి, పటెడబెయ్యె దేవతలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్యమాసంలో ఆదివాసులు నీతి నిష్టలతో అధ్యాత్మీకంలో ఉండాలని, ఆధ్యాత్మీక మార్గంతోనే మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. 7 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మించగా దానిని ప్రారంభించారు. గ్రామలంఒ అంగన్‌వాడీ భవనం కోసం 5 లక్షలు మంజూరు కాగా నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. జల్కర్‌దేవి ఆలయ నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు



అయ్యాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలోఇన సీసీరోడ్డు, తాగునీటి బావి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు జడ్పిచైర్‌పర్సన్‌కు విన్నవించగా ఇప్పటికే 5 లక్షలుసీసీ రోడ్డు, 5 లక్షలు బావి నిర్మాణం కోసం మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. అనంతరం గౌరి గ్రామానికి చెందిన మూసా పటేల్ గత కొద్ది రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతుండగా అతని ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థి తులను అడిగి తెలుసుకన్నారు. మెరుగైన చికిత్స కోసం తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని ధైర్యనిర్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, సర్పంచ్‌లు సిడాం భీంరావు, శ్యాంరావు, ఎంపిటిసి భగవంత్‌రావు, నాయకులు షేక్ ఖదీర్, యూసుఫ్, గెడాం, లక్ష్మణ్, ఆత్రం శంకర్, పెందూర్ మొహన్, పూసం మారు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## అయ్యక్ భీమన్న దేవుని జాతన పోస్టర్ల ఆవిష్కరణ

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలోని పాత దంతన్‌పల్లిలోని అయ్యక్ భీమన్న దేవుని ఆలయంలో ఈ నెల 19నుండి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు జాతర ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ జాతర ఉత్సవాల పోస్టర్లను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తిర్యాని మండలంలోని నాయకులతో కలిసి స్థానిక కుమ్రంభీం చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాత దంతన్‌పల్లి అయ్యక్ భీమన్న దేవుని జాతర మహోత్సవాలు ఈ నెల 19నుండి మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అలాగే మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాయిసెంటర్ సర్‌మేడి కుర్సెంగ మోతిరాం, మండల సర్‌మేడి కోట్నాక గణపతి, మడావి నర్సింగ్ రావు, తోటి సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం సంతోష్, నిర్వాహకులు గంగారం తదితరులు పాల్గోన్నారు.

## దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో గల రైతు వేదికలో దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హాఫీజ్ రిజ్వాన్ ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సర్పంచ్ హాజరై వృద్ధులకు బ్లాంకెట్స్‌ను అందజేశారు. సొసైటీ అధ్యక్షులు హాఫీజ్ రిజ్వాన్ మాట్లాడారు. రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని నాయకులు కోరారుఈకార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ సత్యపాల్, వ్యవసాయ సొసైటీ వైస్ చైర్మన్ పద్మాకర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ తలమడుగు దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వసీంఉద్దీన్, ఉపాధ్యక్షులు కలీం, శ్రీనివాస్‌రెడ్డి, రఫీక్, వెంకన్న యాదవ్, అజరుద్దీన్ మోసిన్, పర్సన్‌మజార్ ,నదీమ్ పాల్గొన్నారు.

## హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై ప్రవళిక, బీజేవైఎం నాయకులు కిరణ్ హిందూ ధర్మ జాగరణ సమితి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జడ్పీటీసీ అనిల్‌జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం ఒక అద్భుత కార్యక్రమమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శమన్నారు. అందతత్వ రహిత తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌సమాద్, సర్పంచ్ పెంట వెంకటరమణ, సర్పంచ్ సుభాష్ జాదవ్ పాల్గొన్నారు.

## క్రీడాకారులు నిరంతర సాధన చేయాలి

### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా క్రీడాకారులు నిరంతర సాధన చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదిలాబాద్ క్రికెట్ లీగ్ పదకొండవ సీజన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత పది సంవత్సరాలుగా ఆదిలాబాద్ క్రికెట్ లీగ్ పోటీలను స్థానిక డైట్ మైదానంలో నిర్వహిస్తుండగా పోటీల్లో 24 జట్లు తలపడనున్నాయి. క్రీడా పోటీల నిర్వహణకు మైదానంలో పూర్తి ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువా, పుష్పగుచ్ఛలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు ప్రహ్లాద్, శివ, కౌన్సిలర్ అశోక్‌స్వామి, నిర్వాహకులు మోసిన్, యూసఫ్, అస్లాం తదితరలు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను తక్షణం పరిష్కరించండి

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రజావాణి సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమా వేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణిలో ఉమ్మడి జిల్లాలోని మారు మూల గిరిజన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులను సమర్పించారు. ప్రాంగణం మిల్లెట్ కేఫ్ నిర్వాహకురాలు గడ్డం భీంబాయి స్థానికంగా ఉండేందుకు తనకు ఐటీడీఏ క్వార్టర్, వందశాతం వికలాంగురాలినైనందున మూడు చక్రాల స్కూటర్ మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఓ జనరల్ కనక భీంరావు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఈఈ రాథోడ్ భీమ్‌రావ్, ఓఎస్‌డీ క్రిష్ణయ్య, ఏఓ రాంబాయి, జేడీఎమ్ నాగభూషణ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ పాల్గొన్నారు.

## నాగోబా పోస్టర్లు ఆవిష్కరణ

ఉట్నూర్,ప్రభాతవార్త:

మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయతీలోని క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ కిట్‌లను ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, పీజేఆర్ స్థానిక సర్పంచ్ పంద్రలతా అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నాగోబా పోస్టరు ఆవిష్కరించారు. ఈనెల 21న కేస్లాపూర్‌లో నాగోబా మహాపూజ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 24న దర్బార్ ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మెస్రం వంశీయులు, పటేళ్లు వెంకట్రావు, కాటోడ, నాగోబా టెంపుల్ చైర్మన్ మెస్రం తుకారం, మెస్రం వంశీ ఉద్యోగ సంఘ నాయకులు మెస్రం శేఖర్ బాబు, నాగనాథ్ పాల్గొన్నారు.



# జేకే యాజమాన్యం పనితీరుతో పట్టణ ప్రజలకు తప్పని తిప్పలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని జేకే పేపర్ మిల్లు యాజమాన్యం పనితీరుతో పట్టణ ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. పట్టణంలోని ఓల్డ్ కాలనీలో ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయంటు గేటు ఏర్పాటు చేయడానికి యత్నించిన మిల్లు ప్రతినిధులకు బీఆర్ఎస్ నాయకులు నియాజోద్దీన్ బాబా, ఆ కాలనీ ప్రజలు సోమవారం అడ్డుకున్నారు. వెంటనే మున్సిపల్ కమీషనర్ అంజయ్యకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని అనుమతి పత్రాలు చూపించాలని కోరుగా మిల్లు ప్రతినిధులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా నాయకులు, కాలనీ ప్రజలు మాట్లాడుతూ పట్టణంలోని ఈఎస్ఐ వాటర్‌ట్యాంక్, ఎస్పియం క్రీడామైదానం ఎదురుగా మున్సిపాలిటి



ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన రోడ్లపై గోడలు నిర్మించి మూసివేయడం జరిగిందని, ఫారెస్టు క్వార్టర్ల మధ్యలో ఉన్న రోడ్డును సైతం మూసివేయడం జరిగిందని వాపోరారు. లారీ చౌరస్తా సమీపంలోని గేటు ద్వారా రాత్రి పది గంటలు దాటితే కాలనీవాసులకు వెళ్లనివ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గేటు కారణంగా రాత్రి సమయాల్లో ఆసుపత్రులకు, ఇతరాత్ర అత్యవసర పనులకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో ఓల్డ్ కాలనీలో సైతం గేటు వేయడానికి వచ్చారని, ఈ గేటు ఏర్పాటు అయితే మరింత ఇబ్బందులు తప్పవన్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి పట్టణంలోని ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రోడ్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏకలవ్య పాఠశాల మంజూరు చేయాలి

**జైనూర్,ప్రభాతవార్త :**



జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఏకలవ్య పాఠశాల మంజూరు చేయాలని పద్మశ్రీ కనక రాజు కోరారు. సోమవారం ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు నివాసానికి వెళ్లి అక్కడ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో ఏకలవ్య పాఠశాల మంజూరు అయితే విద్యార్థులకు ఇంకా మంది విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఎంపి సోయం బాపురావుకు శాలువాతో సన్మానం చేయగా ఎంపి సోయం బాపురావు పద్మశ్రీ కనక రాజుకు శాలువాకప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమకంలో ఆదివాసి నాయకులు వెంకటేశ్వర్‌రావు, జుగ్నాక దేవురావు, సోయం రాజు, కనక కొద్దు, గణపత్, ఆత్రం మాణిక్‌రావు, సోనెరావు, తదితరులు ఉన్నారు.

## ఆదివాసి సంస్కృతి పరిరక్షణకు కృషిచేయాలి

**.. ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

**జైనూర్,ప్రభాతవార్త :**



తరతరాలుగా వస్తున్న ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషిచేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం జైనూర్ మండలంలోని అలిగూడాలో కొలువై ఉన్న తోపభీమల్ జంగుబాయి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ ఆదివాసి సంస్కృతిని రాబోవు తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఆదివాసులు విద్యావంతులుగా తయారు కావాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో మహిళలు రక్తహీనత కలిగి ఉండడానికి ముఖ్య కారణం పౌష్టికాహార లోపమేనన్నారు. గతం మాదిరిగా అంతర పంటల్లో ఆహార పదార్థాలు పండిచంఆలని, వాటిని ఆహారంలో తీసుకుంటే పౌష్టికాహార లోపం తగ్గి రక్తహీనతను నిర్మూలించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిర్లె లక్ష్మణ్, పీవీటిజి ఏపీఓ ఆత్రం భాస్కర్, సర్పంచ్‌లు జాలింషావు, శ్యాంరావు, నాయకులు మెస్రం అంబాజిరావు, ఆత్రం శంకర్, ఉయిక చందన్‌షావు, పెందూర్ దేవురావు, భక్తులు ఉన్నారు.

## వార్త దినపత్రిక 2023

# క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



వార్త దినపత్రిక 2023 క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, జిల్లా పౌర సంబంధాల అధికారి(డిపిఆర్ఓ) కృష్ణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఎక్కడ, ఏ సమయంలో ఏం జరిగినా పూర్తి వివరాలను ప్రజలకు అందించడంలో వార్త దినపత్రిక కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాలకు సైతం అందించి అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా మీడియా ముందుంటుందని అన్నారు. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ పథకాల ఫలాలను ప్రజలకు అందించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో గోపతి సత్తయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి క్యాతం రాజేష్, కాగజ్‌నగర్ ఆర్‌సి షఫి ఉల్లా, వార్త పాత్రికేయులు రవీందర్, విరేశం,రాజు,సురేష్,ప్రసాద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేల స్థావరాలపై దాడులు

**దహెగాం,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని దహెగాం, గొర్రెగుట్ట గ్రామాల సమీపంలో ఆదివారం కోడి పందేలా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కోడి పందేలా నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. దహెగాం గ్రామానికి చెందిన మోర్లె తిరుపతి, బుర్రి రాము, చింతపూడి పున్నం, మరో నలుగురు పరారీ అయ్యారని, బెల్లంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల ఎల్లయ్య, పెర్కపెల్లి గ్రామానికి చెందిన భూకం రాము, సీసీసీ నస్పూర్‌కు చెందిన బొక్క వెంకటేశ్వర రావు, బొక్క కోటేశ్వర రావులు సెకండ్ జోన్ మాజిద్ కాలనీకి చెందిన దూర లస్మయ్య,, బోరిగాంకు చెందిన పస్తాం బాలరాజులు పట్టుబడ్డారని ఒకరు పారిపోయారని అన్నారు. నిందితుల నుండి 4150 రూపాయలను 4 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఇలాంటి అసాంఘీక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

## నేడు శివమల్లన్న స్వామి దేవాలయ హుండీ లెక్కింపు

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయ హుండినీ మంగళవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వేణుగోల్ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అదికారుల పర్యవేక్షణలో ఉదయం 10 గంటలకు లెక్కింపు చేయనున్నట్లు తెలిపారు.

## గిరిజన గ్రామాల ప్రజలకు బ్లాంకెట్ల పంపిణి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయతీ పరిధిలో గల ఊట్‌పల్లి ,రేగుల గూడ,కోలాం గూడ గిరిజన ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ట్రాక్స్‌పోర్టు జాయింట్ కమీషన్ పాండురంగ నాయక్ ఉలన్ బ్లాంకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీక్యాప్(ఎన్‌జీఓ) వెంకట్, కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్ కోరిక మేరకు తన జన్మదిన సందర్భంగా గిరిజన గ్రామాల ప్రజలకు బ్లాంకెట్లను పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివాసిలు తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని చదువుతోనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చిని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్‌రూరల్ సీఐ నాగరాజు, రిటైర్డ్ తహసీల్దార్ సుభాష్, చారి, తిరుపతిగౌడ్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని ఇంటి ముందు మహిళలు, యువతులు, చిన్నారులు రంగు రంగుల ముగ్గులు చేశారు. పట్టణాల నుండి పల్లెలకు ప్రజలు తరలి రావడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. కుటుం సమేతంగా ప్రజలకు ఆలయాల్లో వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయాల్లో సందడి నెలకొంది. పలు చోట్ల గాలి పటాలు, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నస్పూర్,ప్రభాతవార్త :**

ఈనెల 18 నుండి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించబోయే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ వందన, కౌన్సిలర్ మేకల దాసు, చిడం మహేష్‌లు కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించారు. ప్రతీ ఒక్కరు కంటటి డాక్టర్‌తో పరీక్షలు చేసుకోవాలని కంటి వెలుగు పరీక్షలకు వచ్చే వారి కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సైక్లింగ్ క్రీడా ఆరోగ్యదాయకం

**ఎంపిపి స్వర్ణలత శ్రీనివాస్**

హాజిపూర్,ప్రభాతవార్త :

సైక్లింగ్ క్రీడ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని హాజి పూర్ ఎంపిపి మందపెల్లి స్వర్ణలత శ్రీనివాస్, ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వరనంయలో ఆదివారం మండలంలోని బుగ్గగట్టు హనుమాన్ విగ్రహం ఎదురుగా నిర్వహించిన సైకిల్ రేస్ అండర్-10, అండర్-12, అండర్-15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి మందపెల్లి స్వర్ణలత శ్రీనివాస్,వైస్ ఎంపిపి బేతు రమాదేవి జెండాలు ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై అండర్-15 సైకిల్ రేస్ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి గెల్లు సిద్ధుకు రూ. 3 వేలు నగదుతో పాటు షీల్డును ప్రధానం



చేశారు. రెండవ బహుమతి మల్యాల అభినయ్‌కు రూ.2వేలు మందపెల్లి స్వర్ణలత, శ్రీనివాస్, మూడల బహుమతి మడిపెల్లి సిద్దుకు రూ. వెయ్యి వైస్ ఎంపిపి బేతు రమాదేవి రవిలు అందజేశారు. అండర్-12 సైకిల్ రేస్ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి జేబి హర్మన్‌కు రూ. 1500లు రెండవ బహుమతి 1000 రూపాయలు, మూడో బహుమతి విష్ణు రూ. 500లను గుడిపేట్ సర్పంచ్ లగిశెట్టి లక్ష్మి రాజయ్య అందజేశారు. అండర్-10 సైకిల్ రైస్ పోటీలో గెలుపొంది అత్తె మొక్షజ్ఞ వర్మకు రూ. 500 బీఆర్ఎస్ పార్టీ మండల య ఊత్ అధ్యక్షులు దొమ్మటి బాపు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న 60 మందికి మెడల్స్ ను రైల్‌టెల్ ఇంటర్‌నెట్ నిర్వహ కులు లగిశెట్టి రవి, చింతకింద శ్రీధర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువరాజ్యం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు గొర్రె లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చింకింద సుధన్, గౌరల సలమా దారులు అత్తె సాగర్, వోడ్నాల సత్నఆరాయణ, ఎంపిటిసి ఒడ్డె బాలరాజ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, యువరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మల్యాల రాజ్‌కుమార్, అలిశెట్టి కోఠి, దొమ్మటి రాజేష్, పీఈటిలు నరేందర్, మేకల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం
## క్యాలెండర్ ఆవిష్కరణ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నూతన క్యాలెండర్‌ను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై సునీల్ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెందూర్ క్రిష్ట, కార్యదర్శి ఉయిక విష్ణు, ఉపాధ్యక్షుడు కొట్నాక్ చందు, మండల ఇన్‌చార్జి ఆత్రం తనుష్ పాల్గొన్నారు.

## వార్తలలో ప్రభంజనం
## వార్త దినపత్రిక

**- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



వార్తలలో ప్రభంజనం వార్త దినపత్రిక అని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. వార్త దినపత్రిక కాలమానిని రాష్ట్ర మంత్రి అల్లోల తన నివాస కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో వార్త దినపత్రిక ముందుందని కొనియాడారు. ఇకముందు కూడా వార్త తన వార్తలతో ప్రభంజనం సృష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో గోపతి సత్తయ్య, నిర్మల్ జిల్లా ప్రతినిధి సట్ల హన్మాండ్లు, నియోజకవర్గ బాధ్యులు, మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై మాక్ డ్రిల్

రామకృష్ణాపూర్,ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రామకృష్ణాపూర్ మున్సిపాలిటిలోని 1 వార్డు డివినిటి పాఠశాల నందు కంటి వెలుగు కార్యక్రమము పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటి మేనేజర్ మాట్లాడుతూ మాక్ డ్రిల్‌లో ప్రజలకు ఏ విధముగా పరీక్షలు నిర్వహిస్తారో తెలుపుతూ పట్టణ ప్రజలు అందరూ కూడా ఇట్టి కార్యక్రమములో పాల్గొని ఎరవైనా కంటి సమస్యలు ఉన్నచో పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అదే విధంగా దగ్గరి చూపు సమస్య ఉన్న వారికి తక్షణమే అద్దాలు ఇవ్వడం జరుగుతుందని దూరపు చూపు ఉన్న వారికి ఆర్డరు పై అద్దాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం కళ చైర్‌పర్సన్, అర్రం విద్యా సాగర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్‌లు, డాక్టరన నీరజ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మానస, యూపీహెచ్‌సి డాక్టర్ శ్యామల పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం
## ఆధ్వర్యంలో మంత్రికి వినతి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. ఇందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి శంకర్, మైల గంగాధర్, నాయకులు నాగభూషణ్, విజయ్, సతీష్, రవికాంత్, చంద్రశేఖర్, చంద్రగౌడ్, రాజేశ్వర్, చంద్రయ్య, సుకుమార్; రాజశేఖర్, చిన్నయ్య,మధుసూదన్, నవీన్ రెడ్డి, గంగన్న, లింగన్న తదితరులు ఉన్నారు.

# మంచిర్యాల వార్త

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



అక్రమంగా తరలిస్తున్న కలపను ఫారెస్ట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బోరిగామ అటవీ ప్రాంతం నుంచి దుండగలు అక్రమంగా కలప తరలిస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు ఆదివారం రాత్రి ఎఫ్ఆర్ఓ గణేష్ దాడి కలపను పట్టుకున్నారు. సోమవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎఫ్ఆర్ఓ వివరాలు వెల్లడించారు. ఐదుగురు స్మగ్లర్ల వద్ద నుంచి రూ.2లక్షల కలపను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ ముక్తార్, హైమద్, ఎఫ్‌బీఓ బింజి, డ్రైవర్ రైస్, వాచర్ అనిల్ ఉన్నారు.

## చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

**-ఎంపీ సోయం బాపురావు**

తాంసి, ప్రభాతవార్త:



యువత చదువతో పాటు ఆటల్లోనూ రాణించాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. సోమవారం తాంసి మండలంలోని లింగూడ గ్రామంలో జై భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ పోటీలను ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన సోయం బాపురావుకు గ్రామస్తులు, ఆదివాసీ ఆడపడుచులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీను శాలువాతో ఘనంగా సన్మానించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొడసం జైవంతబాయిశంబు, గ్రామపటేల్ మండడి గంగాధర్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఆత్రం భారత్, అంబుగమ సర్పంచ్ యశ్వంత్, ఉప సర్పంచ్ పోచిరాం, మెస్రం భుజంగ్‌రావు, బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, నాయకులు పోచ్చారెడ్డి, విలాస్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాసర వద్ద గోదావరిలోకి దూకి మహిళ ఆత్మహత్య

ముధోల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా బాసర వద్ద గుర్తుతెలియని మహిళ గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసు కున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి బ్రిడ్జిపై మహిళ సంచిలో జాకెట్, చీరతో వదిలి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. స్థానిక జాలర్ల సహాయంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. ఆచూకీ తెలిపిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై మహేష్ కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జనవరి 19 నుంచి కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

**- రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**
**- జనవరి 18న సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభిస్తారు**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

కంటి వెలుగు కార్యక్రమం శిభిరాలను ఈనెల జనవరి 19వ తేది నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి, హైదరాబాద్ నుంచి రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వీ, కమీషనర్ శ్వేతలు బీఆర్‌కె భవన్ నుంచి వెలుగు క్యాంపుల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ తరపున తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు. జనవరి 18న ఖమ్మంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జడ్పి చైర్మెన్‌లు, ఎంపిటిసి, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లాలో కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌వో వాట్సప్ ద్వారా ప్రతీ బృంధం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని, జిల్లాలోని అన్ని వైద్య బృంధాలు నైట్‌హాల్ట్ చేసేలా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 వరకు బృందాలు క్యాంపు లోకేషన్‌కు చేరుకోవాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్ఎంపిలు, విఓఏలను భాగస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. ప్రతీ వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని, మందులు, కళ్లద్దాలు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఎంపిడివోలు, ఎంపిఓ, తహసిల్దార్‌లు మండల ప్రత్యేకాధికారులు ప్రతీరోజు వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని సూచించారు. డిఎం అండ్‌హెచ్‌వో, ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని సూచించారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కంటే బృంధాల సంఖ్యను రెట్టింపు చేసినందుకు అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చేవిధంగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల వరకు తప్పనిసరిగా కంటి వెలుగు బృంధం సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. 30 వేల కళ్లద్దాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డిఎస్పీ జీవన్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధన్‌రాజ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- గౌరవ అధ్యక్షులు ఎ.ముత్యం రావు**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కమిటీ సమావేశం స్థానిక శాంతినగర్ సిఐటియు కార్యాలయంలో ఆరేపల్లి చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.ముత్యం రావు మాట్లాడారు. జిల్లాలోని సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న పెరిగి వేతనాల ఏరియర్స్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పదే పదే అధికారులను కలిసి వినతులు అందజేసి, ఆందోళనలు నిర్వహించిన ఫలితం లేదని అన్నారు. ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు దశలవారీగా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు శ్రావణపల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, వడ్లకొండ రాజయ్య, మల్లారపు కొమురయ్య, సింగారపు గట్టయ్య, ఆరెపల్లి సురేష్, చిప్పకుర్తి చందు, శ్రావణ్ తదితరులున్నారు.

## శ్రీశ్రీ కళా వేదిక యువజనోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



ఈనెల 22న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ హాల్లో జరిగే యువజన ఉత్సవానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్‌చే ఆవిష్కరింబడింది. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని జగిత్యాల జిల్లా అని కళా సాంస్కృతిక రంగాల్లో అగ్రగ్రామిక నిలిపేందుకు కవులందరూ కృషి చేయాలని కోరారు.ఎందుకు గాను జిల్లా అధికార యంత్రాంగం పక్షాన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి చోళేశ్వర్ చారి,సంస్థ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు బావండ్లపెల్లి రవళి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి,ఉపాధ్యాక్షులు కట్ట వేణు,ముఖ్య సలహాదారు డి.ప్రకాష్,సంద రాజేంధర్,కవులు,కళాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిరుమలాపూర్, హిమ్మత్ రావుపేట గ్రామాలలో సంక్రాంతి సంబరాల్లో చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ పాల్గొన్నారు. తెలంగాణ లో పండుగలు ఆత్మీయతల మధ్య జరుగుతాయని ఎమ్మెల్యే అన్నారు. పాతతరం ఆటలు సిర్రగోనే,గంగిరెద్దు ఆటలు, చిన్నపిల్లలతో ఆటలు ఆడి, గాలిపటాలు ఎగరేసి,ఉత్సహం నింపారు.ఈ కార్యక్ర మంలో తిర్మలాపూర్ సర్పంచ్ గంగుల పద్మ మల్లేషంయాదవ్, హిమ్మత్‌రావుపేట సర్పంచ్ కృష్ణరావు,సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగారావు,పోలు రాజేంధర్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్,ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొలాపూరం రమేష్,పట్టణ అధ్యక్షుడు ప్రభుదాస్,ఎంపిటిసి బసవేణి మహేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేంధర్ పాల్గొన్నారు.

## గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం సంగంపెల్లి గ్రామంలో జగిత్యాల కొరమాండల్ మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంత రం మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ నరేష్,జగిత్యాల మేనేజర్ అనూక్,సిబ్బంది యాదగిరి, సందీప్ పాల్గొని విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా మేనేజర్ అనూక్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానం మన సంస్కృతిలో ఒక భాగమని,రైతులు మన గ్రోమోర్‌లో లభించే సేంద్రియ ఎరువులను ఉపయోగించుకోవాలని నేల ఆరోగ్యాన్ని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లవ్వ-మల్లయ్య,రైతులు మీనయ్య,దేవేంధర్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం పరిశీలించిన అదనపు కలెక్టర్

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం వంజరపల్లిలో కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన సదుపాయాలను పరిశీలించి,అధికారులకు తగు సూచనలు చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచనలు చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని ఆ విధంగా ప్రతిరోజు 120 మందికి అనగా ఉదయం 60 మంది,సాయంత్రం 60 మంది హాజరు అయ్యే విధంగా ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్,మండల ప్రత్యేక అధికారి రమేష్,ఎంపిడివో రాజేశ్వరి,ఎంపివో రవిబాబు,బంజరపల్లి సర్పంచ్,ఉప సర్పంచ్,గ్రామ పంచాయతీ సిబ్బంది,వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు ధరఖాస్తు అవమాన భారంతో యువకుడి ఆత్మహత్య

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



తప్పుడు ధరఖాస్తు ఇచ్చిందనే అవమాన భారంతో తన కొడుకు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాజు (34) (హైదరా బాద్‌లో ఎక్స్‌ప్రెస్ టీవీ ఛానలో పనిచేస్తున్న) అను యువకుడు తన ఇంటి ముందు ఉన్న జెల్ల భవాని అను మహిళ కొడుకు ఆధిత్యవర్ధన్ జెల్ల రాజు నన్ను చూసుకుంటూ తిట్టాడని తల్లి భవానికి చెప్పడంతో రాజు ఇంటి వద్దకు వచ్చిన జెల్ల భవాని నానాబూతులు తిట్టి అనంతరం పోలీస్‌స్టేషన్‌లో జెల్ల రాజుపై తప్పుడు ఫిర్యాధు చేసిందని, ఇట్టి తప్పుడు ఫిర్యాధు అవమాన భరించలేకనే తన కొడుకు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని మృతుడి తండ్రి జెల్ల కొమురయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. గతంలో రెండు కుటుంబాలకు భూముల తగాదాలు ఉన్నాయని, నన్ను ఇదివరకు కూడా కొట్టారని, అప్పుడు వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు జెల్ల కొమురయ్య తెలిపాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## జగిత్యాల ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 20 వాహనాలను తేది 2023 జనవరి 18 బుధవారం రోజున ఉదయం 11.00 గంటలకు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని,కావున ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జగిత్యాల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఇన్ ఫిట్ క్రషర్ అండ్ కన్వేయర్ టెక్నాలజీ అద్భుతం

- జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ చైర్మన్ నవీన్ జిందాల్



**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 2లో గల ఐపిసిసి ఇన్ ఫిట్ క్రషర్ అండ్ కన్వేయర్ టెక్నాలజీ అద్భుతమని జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ చైర్మన్ నవీన్ జిందాల్ అన్నారు. ఈ మేరకు జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ చైర్మన్ నవీన్ జిందాల్ తన టీమ్‌తో కలిసి ఆర్జీ 3ని సందర్శించారు. జిఎం ఆఫీస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఓసిపి 2లో గల ఐపిసిసి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా తెలుసుకున్నారు. ఇంత అద్భుతమైన సాంకేతికత గల టెక్నాలజీ 1994 నుంచే వినియోగిస్తున్న సింగరేణికి అభినందనలు తెలిపారు. దీనిలో సాధక బాధకాలను, లాభ నష్టాలను తెలుసుకొని ఆస్ట్రేలియా, మొజాంబియా దేశాల్లోని గనులలో వాడాలని తమ బృందం ఈ విజిట్‌కు వచ్చినట్లు తెలిపారు. సహకరించిన సింగరేణి యాజమాన్యం, జిఎం టి.వి రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బృందంలో కోల్ ఇండియా మాజీ సిఅండ్ఎండి ఎకె ఝా, కపిల్ దగత్, ఓం ప్రకాష్, రాజేష్ బస్వాలా ఉన్నారు. ఈ బృందం ఓసిపి 2 గనిని సందర్శించి క్రషర్, స్రెడర్‌ల పని విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సింగరేణి తరుపున ఎజిఎం ఇఅండ్ఎం పి.ఎలీషా, ఎజిఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, ఓసిపి 2 పీవో నరేందర్, పిఇ నాగరాజు, డిజిఎం ఐఇడి చంద్రశేఖర్, సర్వే ఆఫీసర్ లక్ష్మణ రాజు, డివైపిఎం మారుతి తదితరులున్నారు.

# జనవరి 19 నుంచి జిల్లాలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

- జనవరి 18న ఖమ్మంలో సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు
- శిబిరాల నిర్వహణ పట్ల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జనవరి 19న ఉదయం 9గంటల నుంచి జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం మంత్రి హరీష్ రావు ఖమ్మం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర సిఎస్ శాంతికుమారీ, డిజిపి అంజన్ కుమార్, వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమీషనర్ శ్వేతలు హైదరాబాద్ బిఆర్‌కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 18న ఖమ్మంలో సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలో జనవరి 19న ఉదయం 9గంటలకు మంత్రులు, ఎమ్మెల్యే, శాసన మండలి సభ్యులు, జడ్పి చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకొని వచ్చే విధంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.



వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా సంబంధిత అధికారులకు లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ ఉదయం 8.30గంటల వరకు తప్పనిసరిగా కంటి వెలుగు బృంద సభ్యులు క్యాంప్ ప్రదేశానికి చేరుకోవాలని ఆదేశించారు. జనవరి 18న ప్రతి క్యాంప్ ప్రదేశంలో ట్రయల్ రన్ నిర్వహించి, క్యాంపులకు అందించిన సామగ్రి పనిని పరిశీలించి సర్టిపై చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నో సిగ్నల్

- యథా రాజా తదా పాలనా - నెలలే గడిచిన పట్టించుకోవడం లేదు




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ నడిబొడ్డున సిగ్నల్ లైట్లు పని చేయడం లేదు. ఇదంతా బహిరంగంగానే జరుగుతుంది. ఇక్కడ ఒక్క నాయకునికి కనపడదు. ఇక అధికారులు ఉన్న లేనట్లుగానే వ్యవహరిస్తారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నాలుగు వైపులా నుంచి ఉదయం 5గంటల నుంచి రాత్రి పదకొండు గ ంటల వరకు ప్రజలు నడుస్తుంటారు. రోజులో కొంత సమయం మరి ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. మరి నగర పాలక సంస్థ అధికారులకు ఇక్కడ ఉన్నదే ఏకైక నగరం... అదే గోదావరిఖని ఆ పట్టణంలో ప్రధాన చౌరస్తాలో కనీసం సిగ్నల్ లైట్లు పని చేయక సుమారు ఆరు నెలలు కావస్తుంది. ఇక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రతి రోజూ ఈ చౌరస్తా నుంచి తిరుగుతారు. చిన్న చిన్న గ్రామాల నుంచి మొదలు కొని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, ఇలా ఏ నగరం, పట్టణం చూసిన మనకు రోడ్ల వెడల్పు కార్యక్రమాలు నిర్వహిస్తారు. కానీ మన గోదావరిఖని పట్టణంలో రోడ్లన్ని కుదించినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ కనీసం ఒక ప్రతి పక్షం కూడా కనిపించని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై కనీసం సిగ్నల్ లైట్లు లేని కారణంగా ప్రజలు, చిన్న చిన్న మోటార్ సైకిళ్ల వారికి ఇబ్బందులు మహా అయితే వారికి ప్రమాదాలు కూడా జరుగుతాయి. అయితే కానీ అన్న చందంగా ఉంటంది ఇక్కడి నాయకుల వ్యవహారం. అయితే ఈ లైట్లు సర్వీసు చేయడానికి రామగుండం కార్పొరేషన్‌లోని హోర్డింగ్లు కేటాయించింది మన కార్పొరేషన్. అయితే ఆ హోర్డింగ్‌లు నిర్వహించుకుంటున్న ఏజెన్సీలకు చెప్పడానికి కూడా మన కార్పొరేషన్ అధికారులకు సమయం దొరకడం లేదు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రముఖుల పూజలు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సోమవారం కనుమ పండుగ రోజు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే సిహెచ్ విద్యాసాగర్ రావు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా సిరిసిల్ల రాజన్న జిల్లా ప్రిన్సిపల్ జడ్జీ ప్రేమలత కూడా ఆలయానికి వచ్చి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయ రీతిలో స్వాగతించి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ జెమెని శ్రీనివాస్‌తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బీసీ సంక్షేమం, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పరామర్శించారు. గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య ఇటీవల మరణించగా, కరీంనగర్‌లో సోమవారం దశదిన కర్మ కార్యక్రమానికి సిఎం హాజరైనారు. హైదరాబాద్ నుండి కరీంనగర్ చేరుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ గంగుల నివాసానికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మంత్రి గంగుల కమలాకర్‌ను,కుటుంబ సభ్యులను సిఎం ఓదార్చారు. సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు ఏసిడి చార్జీలపై

# అపోహాలు తొలగించుకోవాలి

- జిల్లా విద్యుత్ సూపరిండెంట్ సత్యనారాయణ

**మల్యాల, ప్రభాత వార్త:** నార్తన్ పవన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో జనవరి నెలలో అందిస్తున్న విద్యుత్ వినియోగం బిల్లులో ఏసిడి చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాలరావు వినియోగదారుల అనుమానాలపై చేసిన ప్రకటనను ఆయన విడుదల చేశారు. వినియోగదారుడు సంవత్సరంలో వాడిన విద్యుత్ కంజప్షన్ పై ఏసిడి చార్జీలను సంవత్సరంలో ఒకసారి మాత్రమే సరాసరిగా లెక్కించి 2 నెలలు డిపాజిట్‌ను నెలసరి బిల్లులో చూపించడం జరిగిందని వివరించారు. వినియోగదారుడు కొత్తని కనెక్షన్ తీసుకున్న సమయంలో చెల్లించిన డిపాజిట్ సొమ్ముకు ప్రతి సంవత్సరం ఏసిడి రూపంలో చెల్లించే చార్జీలను కూడా మొత్తం జమ చేసి డిపాజిట్ రూపంలో వినియోగదారుల పేరిట నికరంగా ఉంటుందన్నారు. అడిషనల్ కనెక్షన్ డిపాజిట్ (ఏసిడి) డిపాజిట్ లపై రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల ప్రకారం లెక్క కట్టి వినియోగదారుడు సర్వీస్ కనెక్షన్ రద్దు చేసి సమయంలో తెలిపారు. అనేక మంది వినియోగదారులు గదులు అద్దెకు ఇచ్చే సమయంలో ఏసిడి చార్జీలను యాజమాని చెల్లించాలని అనుమానాలు కూడా ఉన్నాయని, వినియోగదారులు చెల్లించడం సెక్యూరిటి డిపాజిట్ సొమ్ముతో జమ అవుతుంది కనుక వినియోగదారుడు సర్వీస్ కనెక్షన్ రద్దు చేసుకున్న సమయంలో తిరిగి వాపస్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇతరత్రా సందేహాలకు సమీప విద్యుత్ రెవెన్యూ అకౌంట్స్ విభాగం అధికారులను సంప్రదించాలని, ఏసిడి చార్జీలను చెల్లించి నాణ్యమైన విద్యుత్ పొందాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.